

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in








EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:102 TUESDAY ,SEPTEMBER 22,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :102 మంగళవారం , సెప్టెంబర్ 22, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్'కు శంకుస్థాపన

పేదలకు కోటి రూపాయల విలువైన స్థలాలు ఇస్తున్నాం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..



- రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన
- ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామన్న మంత్రి పొంగులేటి
- గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలో స్పష్టతనిచ్చిన ప్రభుత్వం
- నెల రోజుల్లో అన్నిచోట్లా పనులు మొదలని ప్రకటన

**తెలంగాణ పత్రిక హైదరాబాద్:** హైదరాబాద్ రాయదుర్గంలో నిర్మించతలపెట్టిన 'ఇందిరమ్మ టవర్స్'కు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల ప్రభుత్వమని, పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీకగా కోట్లకు పైగా విలువ చేసే స్థలాలను ఉచితంగా అందజేస్తున్నామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఎకరం భూమి 250 కోట్ల రూపాయలు పలుకుతున్న తరుణంలో, పేదలకు ఇస్తున్న స్థలమే కోటి రూపాయలకు మిగతా2లో

## ఉద్యమ సమయంలో లేని ఆస్తులు అధికారంలోకి వచ్చాక ఎలా వచ్చాయి..??

### మద్దూర్‌లో జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ పరిశీలించిన కాంగ్ నేతలు - ఇనామ్ భూములు పేదలకు పంచాలని డిమాండ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**బీఆర్ఎస్ నేతలకు చెందినవని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్న భూముల పరిశీలనలో భాగంగా ఇవాళ రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూర్ చేరుకున్నారు. నాలుగోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు. బీఆర్ఎస్ నేతలకు చెందినవని ఆరోపిస్తూ, ఆ భూముల నిజాలు నిగ్గుతేల్చేందుకు కాంగ్రెస్ నేతలు గత మూడు రోజులుగా బృందంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగోరోజు హస్తం పార్టీ ప్రజాప్రతినిధుల నిజనిర్ధారణ బృందం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూర్ చేరుకున్నారు. నాలుగోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా ఎంపీ చామల కిరణ్? కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు. జగదీశ్‌రెడ్డి చెరువు కాల్వలు కాజేశారు గత ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు, భూ కబ్జాలు జరిగాయని అవి ప్రజలకు చూపించేందుకే వెళ్తున్నామని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల బృందం వెల్లడించింది. ప్రజాభవన్ నుంచి బయలుదేరిన నిజనిర్ధారణ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా భవన్ నుంచి బస్సులో బయలుదేరారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి సంబంధించిన భూములను ప్రజలకు చూపిస్తామని తెలిపారు. మద్దూర్‌లో 50 ఎకరాల్లో జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ ఉందని, 50 ఎకరాల్లో ఇనామ్ భూములు ఉన్నాయని కాంగ్రెస్ నేతల ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగదీశ్‌రెడ్డి మిగతా2లో



## అయోధ్య ఆలయ నిధుల స్వాహా కేసులో పురోగతి సుప్రీంకోర్టుకు విచారణ నివేదికలు అందించిన ప్రత్యేక బృందం..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**అయోధ్య రామ మందిరం విరాళాల దొంగతనం వ్యవహారంపై కొనసాగుతున్న విచారణ కీలక దశకు చేరుకుంది. ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక విచారణ బృందం (సిట్) సేకరించిన పూర్తి ఆధారాలతో కూడిన నివేదికను సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టు ధర్మాసనానికి సమర్పించారు. ఆలయంలో అమర్చిన సీసీటీవీ కెమెరాలను పరిశీలించగా దాదాపు 105 సార్లు విరాళాల తస్కరణ జరిగినట్లు రికార్డయిన మిగతా2లో

## దానం పిటిషన్ అత్యవసరంగా విచారించండి లేట్ అయితే ఉప ఎన్నిక తప్పదు..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**తనపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానంలో ఆయన తరఫు న్యాయవాది ముకుల్ రోహద్గి మెన్షన్ చేశారు, దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టులో మెన్షన్ చేశారు. హైకోర్టు తీర్పును దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. స్పీకర్ తిరస్కరించిన పిటిషన్‌ను అనుమతించి హైకోర్టు అనర్హత వేటు వేసిందన్న రోహత్గీ, అత్యవసరంగా విచారణ జరపకపోతే ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉందన్నారు. రేపే విచారణ జరపాలని కోరగా, మిగతా2లో



## స్పీకర్‌ను దూషించిన కేసులో తాతా మధు, నవీన్ రెడ్డికి హైకోర్టు నోటీసులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**స్పీకర్‌ను దూషించిన కేసులో ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్? రెడ్డికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నాంపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టి వేయాలని పోలీసులు పిటిషన్? వేశారు. తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది.స్పీకర్?ను దూషించిన కేసులో ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్? రెడ్డికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. గతంలో వీరిద్దరిని అరెస్టు చేయొద్దని నాంపల్లి కోర్టు ఆదేశించింది. దీనిపై పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టి వేయాలని పోలీసులు పిటిషన్ వేశారు. వీరిద్దరూ కలిసి అసభ్య పదజాలంతో దూషించారని, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌నే ఇద్దరూ దూషించారని పీపీ మిగతా2లో

## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్- పౌరసత్వం కేసులో దర్యాప్తునకు ఆదేశాలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే ఎన్నికల జాబితాలో సోనియా పేరు ఉందని ఆరోపణలు- దీనిపై దర్యాప్తును తిరస్కరిస్తూ గతంలో మేజిస్ట్రియల్ కోర్టు ఆదేశాలు- తాజాగా కొట్టివేస్తూ ఆదేశాలు కాంగ్రెస్? అగ్రనేత సోనియా గాంధీకి దిల్లీ కోర్టు షాక్? ఇచ్చింది. 1983లో భారత పౌరసత్వం పొందేందుకు మూడేళ్ల ముందే సోనియా గాంధీ పేరును ఓటర్ల జాబితాలో చేర్చారన్న ఆరోపణపై విచారణకు 2లో

## కేసీఆర్ చారిత్రక నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి

- కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు చేశారన్న జూపల్లి
- వైఎస్సార్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపాటు
- జూరాల వద్ద రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్ల 5.50 లక్షల ఎకరాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరి స్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో మిగతా2లో

## కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం



- ధర్మసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం
- ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్న కడియం శ్రీహరి
- కల్వకుంట్ల కుటుంబానికి వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్న

**తెలంగాణ పత్రిక :**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా 2లో




# రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్'కు శంకుస్థాపన

హైదరాబాద్ రాయదుర్గంలో నిర్మించతలపెట్టిన 'ఇందిరమ్మ టవర్స్'కు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల ప్రభుత్వమని, పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీకగా కోట్లకు పైగా విలువ చేసే స్థలాలను ఉచితంగా అందజేస్తున్నామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఎకరం భూమి 250 కోట్ల రూపాయలు పలుకుతున్న తరుణంలో, పేదలకు ఇస్తున్న స్థలమే కోటి రూపాయలకు పైగా విలువ చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో ఎలాంటి పైరవీలకు తావులేదని, పూర్తిగా లాటరీ పద్ధతిలోనే పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని తేల్చిచెప్పారు. మొదటి విడతలో లక్ష ఇండ్లు నిర్మించి చూపిస్తామని, దసరా నాటికి 2 లక్షల ఇండ్లు పూర్తి చేస్తామని, రాబోయే రెండున్నరేళ్లలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఇదే సమయంలో బిఆర్ఎస్ నేతలపై మంత్రి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ట్విట్టర్ టిల్లు కేటీఆర్‌కు తాను గతంలోనే సవాల్ విసిరానని, ఇప్పటికీ ఆయన దాన్ని స్వీకరించలేదని ఎద్దేవా చేశారు. పేదలను రెచ్చగొట్టడమే కేటీఆర్, హరీశ్‌రావుల పని అని విమర్శించారు. బిఆర్ఎస్ తీరు మార్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి సున్నా సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు.

## అయోధ్య ఆలయ నిధుల స్వాహా కేసులో పురోగతి సుప్రీంకోర్టుకు విచారణ నివేదికలు అందించిన ప్రత్యేక బృందం

అయోధ్య రామ మందిరం విరాళాల దొంగతనం వ్యవహారంపై కొనసాగుతున్న విచారణ కీలక దశకు చేరుకుంది. ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక విచారణ బృందం (సిట్) సేకరించిన పూర్తి ఆధారాలతో కూడిన నివేదికను సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టు ధర్మాసనానికి సమర్పించారు. ఆలయంలో అమర్చిన సీసీటీవీ కెమెరాలను పరిశీలించగా దాదాపు 105 సార్లు విరాళాల తస్కరణ జరిగినట్లు రికార్డయిన ఆధారాలను సిట్ గుర్తించింది. కేసు దర్యాప్తు దాదాపుగా పూర్తయిందని, బాధ్యులైన నిందితుల దరినీ స్పష్టంగా గుర్తించినట్లు కోర్టుకు వెల్లడించారు. నిందితులపై చట్టపరమైన చర్యల దిశగా త్వరలోనే చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు సుప్రీంకోర్టుకు తెలిపారు. విచారణ సమయంలో సీసీటీవీ విజువల్స్, సాక్షుల వాంగ్మూలాలు, రికవరీ చేసిన నగదు మరియు వస్తువులకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు న్యాయస్థానం ముందుంచారు. అలాగే విలువైన కానుకలకు సంబంధించి సాఫ్ట్‌వేర్ ఆధారంగా రశీదులు సృష్టించి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాకర్లలో భద్రపరిచిన తీరుపై సమగ్రంగా విశ్లేషించిన వివరాలను నివేదికలో పొందుపరిచారు. అయితే పిటిషనర్లు అడిగిన నివేదిక ప్రతిని అందించడానికి సుప్రీంకోర్టు నిరాకరిస్తూ, విచారణాధికారుల ప్రక్రియలో జోక్యం చేసుకోవడం సమంజసం కాదని స్పష్టం చేసింది. ఈ వివాదం వెలుగులోకి రావడంతో ఆలయ నిర్వహణ ట్రస్ట్ ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు, పాలనా బాధ్యతలను మాజీ సైనిక అధికారి జితేంద్ర మిశ్రా నేతృత్వంలోని సీఈఓ వ్యవస్థకు అప్పగించిన విషయం విదితమే.

## స్పీకర్‌ను దూషించిన కేసులో తాతా మధు, నవీన్ రెడ్డికి హైకోర్టు నోటీసులు..

స్పీకర్‌ను దూషించిన కేసులో ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్? రెడ్డికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నాంపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టి వేయాలని పోలీసులు పిటిషన్? వేశారు. తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది.స్పీకర్?ను దూషించిన కేసులో ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్? రెడ్డికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. గతంలో వీరిద్దరిని అరెస్టు చేయొద్దని నాంపల్లి కోర్టు ఆదేశించింది. దీనిపై పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టి వేయాలని పోలీసులు పిటిషన్? వేశారు. వీరిద్దరూ కలిసి అసభ్య పదజాలంతో దూషించారని, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్?నే ఇద్దరూ దూషించారని పీపీ పేర్కొన్నారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులపైనా దాడి చేశారని పీపీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ క్రమంలో కౌంటర్? దాఖలు చేయాలని తాతా మధు, నవీన్?రెడ్డికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది. స్పీకర్? గడ్డం ప్రసాద్?పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఓఎస్డీ వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వీరిద్దరిపై ఎస్టీ, ఎస్సీ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్? చేశారు. అనంతరం ఇద్దరికి వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. ఇరువర్గాల వాదనలను విన్న న్యాయమూర్తి, పోలీసుల రిమాండ్? విజ్ఞప్తిని తోసిపుచ్చారు. నిందితులు ఇద్దరూ చెరో పదివేల చొప్పున పూచీకత్తుతో పాటు రెండేసి ష్యూరిటీలను సమర్పించాలని ఆదేశించింది.

**తీర్మానానికి అసంబ్లీ ఆమోదం**

గతంలో సభాపతి గౌరవాన్ని భంగం కలిగించే వ్యాఖ్యలు చేసిన తాతా మధు, నవీన్? కుమార్? రెడ్డిపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తూ చేసిన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. అలాగే వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీర్మానం ప్రతిపాదించారు. స్పీకర్?పై తాతా మధు, నవీన్?కుమార్? రెడ్డి దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోందని, సభా మర్యాదలకు విరుద్ధమైన వ్యాఖ్యలపై నిరసన తెలుపుతూ మహిళల ఎదుట అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తోందని సభ తెలిపింది. బీఆర్ఎస్ సభ్యుల అనుచిత ప్రవర్తలను ఆ పార్టీ అధినేత కేసీఆర్? బాధ్యత తీసుకోవాలని, శాసనసభాపతికి కేసీఆర్? బేషరతుగా క్షమాపణ చెప్పాలని, నిబంధనలకు అనుగుణంగా మండలి ఛైర్మన్ చర్యలు తీసుకోవాలని శాసనసభ తీర్మానం చేసింది. రాజ్యాంగపరమైన అత్యున్నత పదవిలో ఉండి కూడా అవమానం ఎదుర్కోవాల్సి రావటం బాధాకరమని దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఇద్దరు మండలి సభ్యులపైనా క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేస్తూ తీర్మానించారు.

## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్- పౌరసత్వం కేసులో దర్యాప్తునకు ఆదేశాలు

పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే ఎన్నికల జాబితాలో సోనియా పేరు ఉందని ఆరోపణలు- దీనిపై దర్యాప్తును తిరస్కరిస్తూ గతంలో మేజిస్ట్రియల్ కోర్టు ఆదేశాలు- తాజాగా కొట్టివేస్తూ ఆదేశాలు కాంగ్రెస్? అగ్రనేత సోనియా గాంధీకి దిల్లీ కోర్టు షాక్? ఇచ్చింది. 1983లో భారత పౌరసత్వం పొందేందుకు మూడేళ్ల ముందే సోనియా గాంధీ పేరును ఓటర్ల జాబితాలో చేర్చారన్న ఆరోపణపై విచారణకు నిరాకరిస్తూ గతంలో మేజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌ను అనుమతించింది. ఈ పిటిషన్?ను తిరిగి విచారణ చేపట్టాలంటూ దిల్లీ కోర్టు సోమవారం ఆదేశించింది. మేజిస్ట్రేట్ ఉత్తర్వును సరైన వివరణ లేనిదిగా పేర్కొంటూ ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే దానిని కొట్టివేశారు. రౌస్ అవెన్యూ కోర్టుల సెంట్రల్ దిల్లీ కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అడ్వకేట్ వికాస్ త్రిపాఠి ఈ పిటిషన్?ను దాఖలు చేశారు. "భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 175(3)ను పాటించకపోవడం, ముఖ్యంగా సంబంధిత పోలీస్ అధికారి వాదనలు వినకపోవడం, సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి స్టేటస్ రిపోర్ట్ తెప్పించకపోవడం వంటి కారణాల వల్ల సదరు ఉత్తర్వులో చట్టపరంగా స్పష్టమైన లోపం ఉంది. చట్టం ప్రకారం ఉన్న రెండు మార్గాలను అంటే ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించడం లేదా ప్రత్యామ్నాయంగా బీఎన్ఎస్ఎస్ కింద విచారణ జరపడం వంటి అంశాలను మేజిస్ట్రేట్ పరిగణనలోకి తీసుకోనందున ఆ ఉత్తర్వులో ఎటువంటి వివరణా లేదని స్పష్టమవుతోంది." అని న్యాయమూర్తి అన్నారు.

**'ఆ చట్టపరమైన ప్రత్యామ్నాయాలను మెజిస్ట్రేట్ పరిశీలించలేదు'**

ఫిర్యాదులో గుర్తించదగిన నేరం జరిగినట్లు వెల్లడైందా లేదా అనే ప్రధాన అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండానే మేజిస్ట్రేట్ పౌరసత్వం అనే అంశం వైపు మళ్లారని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించడం లేదా బీఎన్ఎస్ఎస్ కింద ప్రొసీడింగ్స్ నిర్వహించడం అనే చట్టపరమైన ప్రత్యామ్నాయాలను మెజిస్ట్రేట్ పరిశీలించలేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే తాజా వాదనలు విన్న న్యాయస్థానం కారణాలతో కూడిన ఉత్తర్వు జారీ చేయాలని మేజిస్ట్రేట్‌కు తిరిగి పంపింది. ఈ కేసు తదుపరి విచారణ కోసం సెప్టెంబర్ 29కి వాయిదా వేశారు. ఈ తీర్పును దిల్లీ కోర్టు తాజాగా పక్కనబెట్టడంతో దర్యాప్తునకు మార్గం సుగమం అయ్యింది.

**అసలు ఈ కేసు ఏంటంటే?**

కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 1983లో భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ దిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ మేరకు ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్? కోరారు. 1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గతంలో బీజేపీ నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు సోనియా పేరును చేర్చారని అందులో పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని చెప్పారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొలగించారని, 1983లో మళ్లీ కనిపించిందని రాసుకొచ్చారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని ఆరోపించారు. రాజీవ్‌ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల ప్రక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటి?" అని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది.

## ఉద్యమ సమయంలో లేని ఆస్తులు అధికారంలోకి వచ్చాక ఎలా వచ్చాయి..?

బీఆర్ఎస్ నేతలకు చెందినవని కాంగ్రెస్? నేతలు ఆరోపిస్తున్న భూముల పరిశీలనలో భాగంగా ఇవాళ రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూర్ చేరుకున్నారు. నాలుగోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు. బీఆర్ఎస్ నేతలకు చెందినవని ఆరోపిస్తూ, ఆ భూముల నిజాలు నిగ్గుతేల్చేందుకు కాంగ్రెస్? నేతలు గత మూడు రోజులుగా బృందంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగోరోజు హస్తం పార్టీ ప్రజాప్రతినిధుల నిజనిర్ధారణ బృందం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూర్ చేరుకున్నారు. నాలుగోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా ఎంపీ చామల కిరణ్? కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు. జగదీశ్‌రెడ్డి చెరువు కాల్వలు కాజేశారు గత ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు, భూ కబ్జాలు జరిగాయని అవి ప్రజలకు చూపించేందుకే వెళు_న్నామని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల బృందం వెల్లడించింది. ప్రజాభవన్ నుంచి బయలుదేరిన నిజనిర్ధారణ కమిటీ సభ్యులు బీఆర్ఎస్? నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా భవన్ నుంచి బస్సులో బయలుదేరారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి సంబంధించిన భూములను ప్రజలకు చూపిస్తామని తెలిపారు. మద్దూర్‌లో 50 ఎకరాల్లో జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ ఉందని, 50 ఎకరాల్లో ఇనామ్ భూములు ఉన్నాయని కాంగ్రెస్ నేతల ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగదీశ్‌రెడ్డి చెరువు కాల్వలు కాజేశారని వెల్లడించారు. 50 ఎకరాలు ఎక్కడి నుంచి సంపాదించారు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూమిని పేదలకు ఎందుకు పంచి ఇవ్వలేదని చామల కిరణ్? కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఉన్నది పేదలకు పంచి ఇవ్వాలని గతంలో నాయకులు ఆలోచించేవారని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మాత్రం దోచుకుంటున్నారని విమర్శించారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూమిని పేదలకు ఎందుకు పంచి ఇవ్వలేదు. ఉన్నది పేదలకు పంచి ఇవ్వాలని గతంలో నాయకులు ఆలోచించేవారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మాత్రం దోచుకుంటున్నారు. ఉద్యమ సమయంలో లేని ఆస్తులు అధికారంలోకి వచ్చాక ఎలా వచ్చాయి?. 162/223 సర్వే నెంబర్‌లో 50 ఎకరాలు ఎక్కడి నుంచి సంపాదించారు?. బలిదానాలుతో వచ్చిన తెలంగాణలో ఫామ్‌హౌస్ సంస్కృతి తీసుకొచ్చారు. 50 ఎకరాల్లో ఇనామ్ భూములు ఉన్నాయి. ఈ ఫామ్‌హౌస్‌లో ఇనామ్ భూములు ఉంటే పేదలకు పంచాలి చామల కిరణ్? కుమార్ రెడ్డి, ఎంపీ

## దానం పిటిషన్ అత్యవసరంగా విచారించండి లేట్

దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టులో మెన్షన్ చేశారు. హైకోర్టు తీర్పును దానం నాగేందర్ సుప్రీంకోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. స్పీకర్ తిరస్కరించిన పిటిషన్‌ను అనుమతించి హైకోర్టు అనర్హత వేటు వేసిందన్న రోహత్గీ, అత్యవసరంగా విచారణ జరపకపోతే ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉందన్నారు. రేపే విచారణ జరపాలని కోరగా, తమ వాదన పరిగణనలోకి తీసుకోవాలని ప్రతివాదులు కోరారు. ఇప్పటికే కేవియట్ దాఖలు చేసినట్లు ఏలేటి, కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాదులు తెలిపారు. రేపు కాకుండా మరో రోజు విచారణకు తీసుకోవాలని ప్రతివాద న్యాయవాదులు కోరగా, బుధవారం కేసు విచారణ జరుపుతామని సీజేఐ ధర్మాసనం స్పష్టం చేసింది.

## కేసీఆర్ చారిత్రక నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ పాలమూరు జిల్లాలో రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ కడతానని చెప్పిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఈనాడు 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఈ నీటి ఎద్దడిని నివారించేందుకు 15 టీఎంసీల గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి జీవో జారీ చేయడమే కాకుండా, రికార్డు స్థాయిలో 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూ సరఫరా వ్యవస్థను కాపాడుతోందని వెల్లడించారు. ఎల్ నినో కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి రూ.20 వేల కోట్ల నిధులు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో విఫలమైన బీఆర్ఎస్, బీజేపీ నేతలు కేవలం శవాలపై పేలాలు ఏరుకునే రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

## కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా ప్రారంభించారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ ప్రతినిధులను శాలువాలతో సన్మానించిన అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రజాక్షేత్రంలో ఉంటూ రేవంత్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి అయ్యేలా పట్టుదలతో పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. 'కొత్త, పాత' వ్యత్యాసాలు వీడి, కేవలం పార్టీ పేరు చెప్పుకుని తిరిగే సంస్కృతికి దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గడిచిన 12 ఏళ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క జాతీయ సంస్థనుగానీ, రూ.1000 కోట్ల ప్రాజెక్టునుగానీ మంజూరు చేయకుండా కుల, మత రాజకీయాలతో చిచ్చు పెడుతోందని ఆరోపించారు. మరోవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటూ, 2014 ఎన్నికల అఫిడవిట్‌లో ఒక్క ఎకరం భూమి కూడా లేదని చూపించిన కల్వకుంట్ల కుటుంబానికి పదేళ్ల పాలన తర్వాత నేడు వందల ఎకరాలు, ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. 2014కి ముందు ఉన్న ఆస్తులు, ప్రస్తుతం ఉన్న సంపదపై తెలంగాణ ప్రజలకు కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలని కడియం శ్రీహరి సవాల్ విసిరారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

- కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలి
- నివాళులర్పించిన ఆత్మకూర్ పద్మశాలి సంఘ నాయకులు
- వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని నాయకుల డిమాండ్

**ఆత్మకూర్: సెప్టెంబర్ 21, (తెలంగాణ పత్రిక):**



తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని ఆత్మకూర్ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సామాజిక సేవలు, తెలంగాణ కోసం ఆయన చేసిన పోరాటాన్ని నాయకులు స్మరించుకున్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు పద్మశాలి సమాజం ఐక్యంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమం, సామాజిక సేవా రంగాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు ఆయన పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు వెల్ద వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఇరుసడ్ల సదానందం, ఉపాధ్యక్షులు పాపాని రవీందర్, చిమ్మని దేవరాజు, గ్రామ అధ్యక్షులు వడ్డేపల్లి వేణుగోపాల్, వెలిదె సుదర్శన్, యూత్ అధ్యక్షులు మార్త రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు కొంపల్లి రవీందర్, రాజు, రాంబాబు, శంకర్, మాచర్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో మాదిగ జాగృతి సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం

**సూర్యాపేట, సెప్టెంబరు 21 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాదిగ జాగృతి సంఘం (వీజీ) ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వీజీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ సైదులు మహారాజ్ సమన్వయంతో జరిగిన ఈ సమావేశానికి సంఘం జాతీయ కన్వీనర్ భీంరావ్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భీంరావ్ మహారాజ్ మాట్లాడుతూ ఆదిజాంబవ మహారాజు నుంచి మహాత్మా జ్యోతిరావు ఫూలే, డా. బి.ఆర్. అంబేద్కర్, కాన్షీరాం వరకు సాగిన సామాజిక న్యాయ ప్రస్థానం గురించి కార్యకర్తలకు వివరించారు. సాంస్కృతిక స్వధర్మం, మహనీయుల ఉద్యమ ప్రస్థానం, సామాజిక చైతన్యం, ఆత్మగౌరవం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మాదిగ జాగృతి సంఘం సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంఘాన్ని విస్తరించేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా సూర్యాపేట జిల్లా వీజీ స్టీరింగ్ కమిటీని ఎన్నుకున్నారు. త్వరలోనే పూర్తి స్థాయి జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వీజీ రాష్ట్ర నాయకులు రాజన్ మహారాజ్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు విజయరామరాజు, నాగేంద్రబాబు మహారాజ్, భాస్కర మహారాజ్, వినీత్ మహారాజ్, శ్రీనివాస్ మహారాజ్, ప్రవీణ్ మహారాజ్, శంకర్ మహారాజ్తో పాటు వివిధ మండలాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## లిపాల్వాయి యువసేన, వల్దాస్ దేవేందర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలులి

-ముఖ్యఅతిథిగా టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిలి

**తెలంగాణ పత్రిక సూర్యాపేట సెప్టెంబర్ 21లి**



ఈరోజు సూర్యాపేట రాజీవ్ నగర్ చౌరస్తా 23 వ వార్డు నందు పాల్వాయి యువసేన వల్దాస్ దేవేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి గణనాథుడి వద్ద 16 వార్షికోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలతో, ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖంగా జీవించాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై చల్లగా చూడాలని కోరుకున్నారని తెలిపారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించి, అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని తెలిపారు. అన్నదానం వితరణ దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు పిల్లల రమేష్ నాయుడు, వల్దాసు దేవేందర్, తండు శ్రీనివాస్, మరియు గణేష్ ఉత్సవ కమిటీ పాల్వాయి యువసేన సభ్యులు వల్దాస్ సైదులు, నకరికంటే సైదులు, వల్దాస్ జీవన్,వల్దాస్ నరేష్, కస్తాల పవన్, వల్దాస్ సందీప్, గుణగంటి ప్రసాద్, కనుకు ప్రవీణ్,వల్దాస్ రవి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అధ్వానంగా కోదాడ మినీ బైపాస్ రోడ్డు

-అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి రాని గిరిజనుల కష్టాలు!

**సూర్యాపేట । సెప్టెంబరు 21 । తెలంగాణ పత్రిక । ప్రతినిధి:**



కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డును మేళ్లచెరువు రోడ్డుతో కలిపే మినీ బైపాస్ రహదారి అధ్వాన పరిస్థితికి చేరుకుంది. రహదారిపై గుంతలు ఏర్పడి, రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో ప్రధానంగా గిరిజన కుటుంబాలు నివసిస్తుండటంతో, రహదారి దుస్థితి వారి రోజువారీ రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, ద్విచక్ర వాహనదారులు నిత్యం ఈ రహదారిపై ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచి రహదారి మరింత ప్రమాదకరంగా మారుతోందని, రాత్రివేళల్లో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. ప్రజల సమస్యలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నాళ్లుగా రహదారి దుస్థితి కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కోదాడ మినీ బైపాస్ రోడ్డును వెంటనే పరిశీలించి, మరమ్మతులు చేపట్టి, శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. “మరి ఈ రోడ్డు ఎప్పుడు బాగుపడుతుంది?” అని గిరిజన ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**నంగునూరు, సెప్టెంబర్ 21(తెలంగాణ పత్రిక):**



స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని పద్మశాలి సమాజం అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, నాయకులు రచ్చ సిద్దు, దాసరి రామలింగం అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సమాజం అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, నాయకులు రచ్చ సిద్దు, దాసరి రామలింగం మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. దేశ సేవకు ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. పదవులు, వ్యక్తిగత ప్రయోజనాలను ఆయన పక్కనపెట్టారని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం నిరంతరం పోరాడారని చెప్పారు. అందుకే ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం కోసం ఆయన చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఆయనలోని సామాజిక స్పృహ, ఉద్యమ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆయన త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పెద్దలు దాసరి రామలింగం, దాసరి రవి, చిప్ప శ్రీధర్, బింగి రవి, పోతన వినోద్, దీకొండ భాను, అరగొండ శశి పాల్గొన్నారు. పద్మశాలి సంఘం సభ్యులు, సమాజం పెద్దలు హాజరయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఈవీ మోటార్ షోరూమ్‌లో అగ్నిప్రమాదం

-నాలుగు ఎలక్ట్రిక్ బైక్‌లు దగ్ధం.. రూ.3 లక్షల ఆస్తి నష్టం

**సూర్యాపేట । సెప్టెంబరు 21 । తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లాకోదాడ పట్టణంలోని ముజాహర్‌నగర్ రోడ్డులోని టీచర్స్ కాలనీలో ఉన్న ఎ= జుఎ మోటార్ షోరూమ్‌లో సోమవారం పార్ట్‌నర్‌షిప్ కారణంగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో షోరూమ్‌లో ఉన్న నాలుగు ఎలక్ట్రిక్ మోటార్ బైక్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో మంటలు మరింత వ్యాపించ కుండా నివారించారు.






## ఆత్మకూరు పాత బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులు ఆపాలి

- డిపో, డివిజనల్, రీజినల్ మేనేజర్లు స్పందించి చర్యలు తీసుకోవాలి
- గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు కొంపల్లి రవీందర్

**ఆత్మకూరు: సెప్టెంబర్ 21,: (తెలంగాణ పత్రిక):**



మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సులను తప్పనిసరిగా నిలిపి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు కొంపల్లి రవీందర్ డిమాండ్ చేశారు. పాత బస్టాండ్ వద్ద బస్సులు ఆగకపోవడంతో వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయాణికుల ఇబ్బందులను ఆర్టీసీ అధికారులు వెంటనే గుర్తించి పాత బస్టాండ్ వద్ద బస్సులు ఆగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమస్య పట్ల డిపో, డివిజనల్, రీజినల్ మేనేజర్ అధికారులు దృష్టికి సారించి తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పాత బస్టాండ్ వద్ద బస్సుల నిలుపుదలపై అధికారులు సానుకూలంగా స్పందించకపోతే గ్రామస్తులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రవీందర్ హెచ్చరించారు. ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని ఆయన కోరారు.

## కిన్నెరసానిపై కుంగుతున్న వంతెన కల! పిల్లర్లకే పరిమితమైన ఆళ్లపల్లి మామకన్ను బ్రిడ్జి

-కోట్ల నిధులు..తుప్పు పట్టిన పిల్లర్లు.. బాధ్యులు ఎవరు?

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో కిన్నెరసాని వాగుపై నిర్మిస్తున్న ఆళ్లపల్లి – మామకన్ను బ్రిడ్జి పనులు అసంపూర్తిగా నిలిచిపోయి ఏళ్లు గడుస్తోంది.బ్రిడ్జికి శాంక్షన్ అయి చాలా సంవత్సరాలు అయినా, కిన్నెరసాని వాగులో పిల్లర్లు వేసి మధ్యలోనే పనులు ఆపేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పనులు మళ్లీ మొదలుపెట్టలేదు. దీంతో పిల్లర్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. పైన ఇనుప చువ్వలు తుప్పుపట్టి వంగిపోయాయి. వాగు ప్రవాహానికి పునాదులు కోతకు గురవుతు న్నాయి. వర్షాకాలంలో కిన్నెరసాని వాగు ఉధృతంగా ప్రవహించే సమయంలో ఆళ్లపల్లి నుంచి మామకన్ను వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి లేకపోవడంతో విద్యార్థులు, రైతులు, గిరిజనులు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## లికొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కాపాడాలి

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 21**



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన సేవలను ఎల్లవేళలా స్మరించుకోవా లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు, చిట్యాల మండల అధ్యక్షులు, పద్మశాలి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లెపాక సైదులు మృతదేహానికి జగదీష్ రెడ్డి నివాళులు



**సూర్యాపేట । ఆత్మకూర్ (ఎస్)।సెప్టెంబరు 21 । తెలంగాణ పత్రిక । ప్రతినిధి:**

ఆత్మకూర్ (ఎస్) మండలం నిమ్మికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బొల్లెపాక సైదులు మృతిచెందారు. ఆయన పార్థివదేహానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సైదులు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సైదులు పార్టీకి అందించిన సేవలను నాయకులు, కార్యకర్తలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ కి ఘన నివాళులు



పాలకుర్తి,సెప్టెంబర్ 21(తెలంగాణ పత్రిక):

స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ మరియు పట్టణ పాలకుర్తి పద్మశాలి సంఘ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలోని బాపూజీ విగ్రహ స్థలం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బాపూజీ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్, పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు, పోపా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలు, సామాజిక సేవా స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మండల స్థాయి ఉత్తమ పీఈటీగా ఝాన్సీరాణి ఎంపిక




సూర్యాపేట । సెప్టెంబరు 21 । తెలంగాణ పత్రిక । ప్రతినిధి:

చిలుకూరు మండల స్థాయిలో ఉత్తమ పీఈటీ (క్రాఫ్ట్ టీచర్)గా ఝాన్సీరాణి మేడం ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చిలుకూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంఈఓ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు, విద్యా, సాంస్కృతిక మరియు ఇతర కార్యక్రమాల్లో ఆమె అందిస్తున్న సేవలను గుర్తించి మండల స్థాయి ఉత్తమ పీఈటీగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఝాన్సీరాణిని అభినందిస్తూ, భవిష్యత్తులోనూ విద్యార్థుల అభ్యున్నతికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఉత్తమ పీఈటీగా ఎంపికైన ఝాన్సీరాణికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, సహచరులు అభినందనలు తెలిపారు.

## బీటీ రోడ్డు పనుల నాణ్యత పై మాజీ కౌన్సిలర్ ఫిర్యాదు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 21



జగిత్యాల పట్టణంలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో నిబంధనలు పాటించడం లేదని మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ ఆరోపించారు. సీసీ రోడ్లపై బీటీ రోడ్డు వేయడానికి ముందుగా రోడ్డును పూర్తిగా శుభ్రం చేసి, ఉపరితలాన్ని సిద్ధం చేసి, సిమెంట్ రోడ్డుకు బీటీ పొర బలంగా అంటుకునేలా పూత వేయాల్సి ఉన్నప్పటికీ అవేవీ పాటించడం లేదని పేర్కొన్నారు.ఇటీవల వర్షం కురుస్తున్న సమయంలో రోడ్డు పనులు చేపట్టడంతో కంకర తేలిపోయి ద్విచక్ర వాహనాలు జారిపడుతున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సెప్టెంబర్ 20న భారీ వర్ష సూచన ఉన్నప్పటికీ రోడ్డు పనులు చేపట్టడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పనులు చేపట్టిన సంబంధిత కాంట్రాక్టర్‌పై, పనులకు ఒత్తిడి తెచ్చిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. గతంలో చేపట్టిన రోడ్డు పనుల నాణ్యతపై కూడా క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ విజ్ఞప్తి చేశారు.

## రైతుల సమస్యలను వదిలేసి, ఆస్తుల సర్వేలో బిజీగా ఉన్నారు: మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆగ్రహం

సూర్యాపేట । సెప్టెంబరు 21 ।తెలంగాణ పత్రిక । జిల్లా ప్రతినిధి :

పెన్ పహాడ్ , నీళ్లు, కరెంట్ లేక దిగాలు పడ్డ రైతన్నల బతుకు సర్వేలో ఉన్నామని చెప్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఆస్తులు సర్వే చేసే పనిలో బిజీగా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలో జగదీష్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నూర్యహాన్‌పేట, గూడెపుకుంట తండాలలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి పంటల పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం చీదెళ్ల సబ్‌స్టేషన్‌ను సందర్శించి లాగ్ బుక్‌ను పరిశీలించారు.

**పర్యటనలో ముఖ్యాంశాలు – డిమాండ్లు:**




కరెంట్, నీళ్లు లేక పంటల నష్టం: "నీళ్లు, కరెంట్ సరఫరా లేక వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి" అని జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్లు కాలిపోతున్నాయి: విద్యుత్ సమస్యల వల్ల పదే పదే విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగి మోటార్లు కాలిపోతున్నాయని ఆరోపించారు. మీడియాకు విజ్ఞప్తి: రైతుల క్షేత్రస్థాయి సమస్యలను, ఎండిపోతున్న పంటలను స్వయంగా పరిశీలించి బాహ్య ప్రపంచానికి చూపించాలని మీడియా ప్రతినిధులను కోరారు. 24 గంటల విద్యుత్ డిమాండ్: సాగునీరు విడుదల చేయాలని, పంటలకు ఉచితంగా 24 గంటల విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ సాగవు: "ప్రభుత్వం చేసే డైవర్షన్ పాలిటిక్స్ చూసి రైతులు తమ సమస్యలను మర్చిపోరు" అని స్పష్టం చేశారు. పోరాట హెచ్చరిక: ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను మం ఆదుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ తరఫున క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## నా సొంత భూమిలో గద్దె నిర్మిస్తున్న సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలి

**-ప్రజావాణి మరియు గ్రీవెన్స్ "డే" లో ఫిర్యాదు చేసిన బాధితుడు మారంపల్లి నారాయణ**

జగిత్యాల, సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక):





జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన మారంపల్లి నారాయణ మీడియా ముందు తన సమస్యను వెల్లడిస్తూ తన సొంత పట్టా భూమి సర్వే నంబర్ 463 లో 30 గుంటల భూమి కలదు. ఇదే గ్రామానికి చెందిన స్థానిక సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ కొందరు వ్యక్తులను తనతో వెంబడి వేసుకొని వచ్చి నా సొంత భూమిలో గద్దె నిర్మాణం చేపడుతున్నాడు. ఇదే అంశంపై పలుమార్లు ప్రజావాణి గ్రీవెన్స్ డె లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఇదే అంశంపై ఎస్పీకి పిర్యాదును ఎండార్స్ చేశారని అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్లో కలువని చెప్పారని తెలిపారు. అయితే పోలీసులను తహసీల్దార్ కార్యాలయం మండల పరిషత్ కూడ కలసి వివరాలు తెలిపినానని పేర్కొన్నారు. సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ మల్యాల తహసిల్దార్ ను పోలీస్ స్టేషన్లో పోలీసులను మండల పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ ను నేను చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం మనిషిని అని నాకు మీరూ చెప్పినట్టు వినకపోతే అధికారులను ట్రాన్స్ఫర్ చేపిస్తానని బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదులో కూడ వెల్లడించడం జరిగిందని అన్నారు. ఇంత వరకు అధికారుల నుండి ఎలాంటి స్పందన గాని న్యాయం గాని జరగలేదని బాధితుడు వాపోయాడు. గత రెండు రోజుల క్రితం నా యొక్క సొంత భూమిలో స్థానిక సర్పంచ్ గద్దె నిర్మించడానికి పనులు మొదలు పెట్టాడు. సర్పంచి పదవిని అడ్డుపెట్టుకొని నేను చొప్పదండి ఎమ్మెల్యే మనిషినని వాస్తవానికి చెవులమద్ది శ్రీనివాస్ చేసే ఆగడాలు బెదిరింపులు మోసాలు మాత్రం చొప్పదండి ఎమ్మెల్యే సత్యం గారికి తెలవదని బాధితుడు ఎమ్మెల్యేకు సూచించారు. సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని నా యొక్క సొంత భూమిలో నిర్మిస్తున్న గద్దెను ఆపాగలరని జిల్లా అధికారులను మండల అధికారులను కోరుతున్నానని తెలిపారు. నూకపల్లి గ్రామ సర్పంచ్ చెవుల మద్ది శ్రీనివాస్ నుండి నాకు ప్రాణభయం ఉందని నాకు ఏదైనా ప్రాణహాని జరుగుతే దానికి పూర్తి బాధ్యత శ్రీనివాస్ దే అని అధికారులకు విన్నవించుకుంటున్నానని తెలిపారు. అతని నుండి నాకు రక్షణ కల్పించగలరని జిల్లా అధికారులకు జిల్లా ఎస్పీకి గ్రీవెన్స్ డే లో పిర్యాదు చేశారు.

## గుట్టను చదును చేసి స్కూల్ నిర్మించాలనే నిర్ణయాన్ని పునర్: పరిశీలించాలి

**-జగిత్యాల కలెక్టర్ కు మోరపల్లి గ్రామ ప్రజలు ప్రజవాణిలో పిర్యాదు**

జగిత్యాల, సెప్టెంబర్ 21(తెలంగాణ పత్రిక):






జగిత్యాల రూరల్ మండల్ మోరపల్లి గ్రామ శివారులోని మోరపల్లి గుట్ట సర్వే నంబర్ 154 లో 8 ఎకరాలు గుట్టను స్కూల్ నిర్మాణం కోసం చదును చేసే ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు గ్రామీణులు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ స్కూల్ నిర్మాణాన్ని తాము పూర్తిగా స్వాగతిస్తున్నామని కానీ స్థల ఎంపిక విషయంలోనే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని వారు తెలిపారు. సుమారు 50 అడుగుల ఎత్తు ఉన్న ఈ గుట్టను ప్రోక్లెయిన్‌లతో చదును చేయడానికి బ్లాస్టింగ్ మిషన్లతో రాళ్లను పగలగొట్టి పిల్లర్ల పుటింగ్స్ వేయడానికి దాదాపు 25 కోట్ల అదనపు ఖర్చు అవుతుందని ఇది స్పష్టంగా ప్రజాధనం దుర్వినియోగం చేయడమేనని గ్రామస్తులు ఆరోపించారు. ఇదే మొత్తంతో రోడ్డు ఫేసింగ్‌లోనే 25 ఎకరాల సమతల భూమి అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అంతే కాకుండ ఈ గుట్టను తొలగించే క్రమంలో దాదాపు లక్ష చెట్లను నరకాల్సి వస్తుందని దీనివల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలగడమే కాకుండ భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మోరపల్లి గ్రామానికి మిగిలి ఉన్న ఏకైక గ్రామ ఆస్తి ఈ గుట్ట ప్రాంతమేనని తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న తమ గ్రామ ఆస్తిని స్కూల్ పేరుతో నాశనం చేయడం తగదని వాపోయారు. ఈ ప్రాంతంలో ఎలాంటి అదనపు ఖర్చు లేని అనువైన ప్రభుత్వ సమతల భూములు ఖాళీగా ఉన్నాయని భావి తరాల భవిష్యత్తును ప్రకృతిని ప్రభుత్వ దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి స్కూల్‌ను వేరే సమతల ప్రదేశానికి మార్చాలని మోరపల్లి గ్రామ ప్రజలు కోరారు. ఈ పిర్యాదులో జగిత్యాల ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి ఉప సర్పంచ్ ఆగునూరి గంగరాజాం మాజీ ఉప సర్పంచ్ ప్రకాష్ దమ్మ లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి దొంగ మోహన్ రెడ్డి నాయకులు దుమల దేవయ్య, అబ్దుల్లా బేతి రాంమోహన్ రెడ్డి, కన్నవేణి అమరేందర్ రెడ్డి ఎడమల నారాయణ రెడ్డి దీకొండ రమేష్ తురగ జైపాల్ కాలగిరి తిరుపతి రెడ్డి ఎడమల రాజిరెడ్డి ఎడమల మల్లారెడ్డి బోల్లె వంశి తదితరులు ఉన్నారు.

## వినాయకుడి కృపతో బీవీ కాలనీ సుభిక్షంగా ఉండాలి

**-భక్తిశ్రద్ధలతో ఈగల్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు**

**-మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం**

సూర్యాపేట । సెప్టెంబరు 21 । తెలంగాణ పత్రిక :



సకల విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే గణనాథుని నవరాత్రి ఉత్సవాలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీవీ కాలనీలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ఈగల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'శ్రీ శ్రీ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల' మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాలనీలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ ఉత్సవాల్లో భాగంగా, నవరాత్రి ఉత్సవాల సహకారదాత, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపూర్ణాహుతి, అన్నదాన కార్యక్రమానికి కాలనీ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గణపతికి ప్రత్యేక పూజలు సమర్పించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. 'గణపతి బప్పా మోరియా' నామస్మరణతో బీవీ కాలనీ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.

**సామాజిక ఐక్యతకు ప్రతీక గణేష్ ఉత్సవాలు: పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్**

ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గణనాథుడి దివ్య ఆశీస్సులతో బీవీ కాలనీ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక పూజలకే పరిమితం కాకుండా ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అన్నదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారా భక్తిలోని మానవతా విలువలు వెల్లివిరుస్తున్నాయని తెలిపారు. గత మూడేళ్లుగా ఉత్సవాలను ఎంతో నిష్ఠతో, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈగల్ యూత్ సభ్యుల సేవలను కాలనీవాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ యూత్ కమిటీ ప్రతినిధులు బాలెంల సాయికుమార్, వేర్పుల శేఖర్, క్రాంతి, నయీమ్, మహేష్, ప్రసాద్, భరత్, నిహాల్‌తో పాటు పలువురు కాలనీ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్న ఉచిత స్క్రీనింగ్ శిబిరాలలో ప్రతి ఒక్కరూ పరీక్షలు చేపించుకోవాలి

-రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. అశోక్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక)సెప్టెంబర్ 21



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో టిబి పరీక్షలు నిర్వహణ, అనంతరం వైద్య సేవలు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ లక్షణాలను తొలిదశలోనే గుర్తించి చికిత్స అందించడంతో వ్యాధి వ్యాప్తిని పూర్తిగా అరికట్టవచ్చని అన్నారు. రెండు వారాలకు పైగా దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, తెమడలో రక్తం పడటం, ఛాతీ నొప్పి, ఆయాసం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, త్వరగా అలసిపోవడం, మెడ లేదా ఇతర శరీర భాగాల్లో వాపులు, గడ్డలు ఏర్పడటం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని తక్షణమే పరీక్షలు చేపించుకోవాలని సూచించారు. శరీరంలోని పలు అవయవాలకు టీబీ సోకే అవకాశం ఉన్నందున అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. తల వెంట్రుకలు, గోర్లు తప్ప శరీరంలోని ఏ అవయవానికైనా టిబి సోకే అవకాశం ఉందని నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. టీబీ లక్షణాలు ఉన్నవారు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లేదా జిల్లా ఆసుపత్రిలో ఉచితంగా ఎక్స్రే, తెమడ పరీక్షలు చేయించుకోవాలని స్పష్టంచేశారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా చికిత్స, మందులు అందిస్తున్నట్లు తెలిపారు. వైద్యుల సూచన మేరకు మందులను క్రమం తప్పకుండా పూర్తి కాలం వినియోగించాలని, మధ్యలో మందులు నిలిపివేస్తే డ్రగ్ రెసిస్టెంట్ టీబీ వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గని కార్మికులు, మురికివాడల్లో నివసించే ప్రజలు, మధుమేహం, హెచ్ఐవీ ఉన్నవారు, ప్రతికూల వాతావరణంలో పనిచేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మొబైల్ ఎక్స్రే వాహనాల ద్వారా అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పక పరీక్షలు చేపించుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి ఒక వ్యాధి గ్రస్థుడను దత్తత తీసుకోవాలనే నినాదంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. మండలస్థాయిలో ఎంపిడిఓ నోడల్ అధికారిగా, మై భారత్ వాలెంటీర్లు సభ్యులుగా ఉంటారని ముఖ్యంగా సంక్షేమ, పంచాయతి, మున్సిపల్, డిఆర్డీఓ, విద్యా, కార్మిక శాఖల సహకారం చాలా అవసరమని తెలిపారు. క్యాంపు మోడులో జరుగుతున్న టిబి స్క్రీనింగ్ పరీక్షలను ప్రతి ఒక్కరూ పరీక్షలు చేపించుకుని టిబి రహిత సమాజానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇది ఒకరి నుండి ఒకరికి సోకే వ్యాధి అని ప్రారంభంలోనే గుర్తించి వైద్య సేవలు తీసుకోవడం వల్ల పూర్తిగా నివారించడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్డిఓ హరికృష్ణ అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 21:



ఈ నెల 23న నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్, ఆర్డీవో, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి గుర్తించిన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను అంచనా వేసి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బారికేడ్లు, విద్యుద్దీపాలు, తాగునీరు, పారిశుధ్యం, వైద్య శిబిరాలు, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయడంతోపాటు గజ ఈతగాళ్లు, రక్షణ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో సామర్థ్యానికి మించి ప్రజలు గుమిగూడకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఊరేగింపులు నిర్ణీత మార్గాల్లో, నిర్ణీత సమయాల్లో కొనసాగేలా ఉత్సవ కమిటీలకు ముందస్తు సూచనలు ఇవ్వాలన్నారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ తీగలు, స్తంభాల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు రెప్పపాటు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యామ్నాయ విద్యుత్ దీపాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. జలాశయాలు, చెరువులు, వాగుల వద్ద నీటి పరిస్థితు లను నీటిపారుదల, మత్స్య శాఖల అధికారులు పరిశీలించాలని తెలిపారు. నిమజ్జనానికి అనువైన ప్రదేశాలను నిర్ధారించి అవసరమైన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారులు, వృద్ధులు నీటి ప్రదేశాల సమీపానికి వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నిమజ్జన ప్రాంతంలో వైద్య సిబ్బంది, అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సామగ్రిని అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పూర్తి సంసిద్ధతతో ఉండాలన్నారు. అన్ని మండలాల్లో మంగళవారం మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసు కుంటూ వారి సహకారంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ తమ పరిధిలోని నిమజ్జన ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు బాధ్యతాయుతంగా క్షేత్రస్థాయిలో ఎదుర య్యే సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరిం చాలని, అత్యవసర సమస్యలను వెంటనే ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నిమజ్జనం పూర్తయిన వెంటనే వ్యర్థాలను తొలగించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని పురపాలక, పంచాయతీ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాలు, ఊరేగింపు మార్గాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. లోటుపాట్లకు తావులేకుండా రెవెన్యూ, పోలీసు, పురపాలక, పంచాయతీ, మత్స్య, గనులు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, భూగర్భ జల, రహదారులు భవనాలు, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్రావు, ఆర్డీవో కృష్ణవేణి, ములుగు పురపాలక కమిషనర్, జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి, గనులు భూగర్భ శాస్త్ర శాఖ సహాయ సంచాలకుడు, సహాయ కార్మిక అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డీఎస్పీ డీసీఆర్బీ, జిల్లా అగ్నిమాపక అధికారి, భూగర్భ జల శాఖ ఉప సంచాలకుడు, రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజినీర్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా నీటిపారుదల అధికారి, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, పోలీస్ స్టేషన్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ పోస్టు భర్తీ చేయాలి

-ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కు వినతిపత్రం అందజేసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21



గుండాల మండలంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు సోమవారం నాడు తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బ్రతికి వెంకటయ్య కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో ప్రిన్సిపల్ పోస్ట్ ఖాళీగా ఉండటం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లోపం వల్ల విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో సమన్వయం లోపించిందన్నారు, గంజాయి వంటి మాదక ద్రవ్యాల పేరుతో విద్యార్థులను వేధిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు నిరంతరం మాదక ద్రవ్యాలు,చెడు అలవాట్ల పై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు, ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధి లక్ష్యంగా ఏర్పడ్డ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు సీనియర్ అయిన రెగ్యులర్ ప్రిన్సిపాల్ ను నియమించాలని, సగంలో ఆగిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కోరారు, స్పందించిన చైర్మన్ సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

# మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి



-సెప్టెంబర్ 23న పెద్దపల్లిలో స్థానిక జిల్లా హాస్పిటల్ లో మెగా ఆయుర్వేద హెల్త్ క్యాంప్ నిర్వహణ

-మెగా హెల్త్ క్యాంప్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 21 ( తెలంగాణ పత్రిక )

జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్షమెగా హెల్త్ క్యాంప్ పోస్టర్‌ను సోమవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.సెప్టెంబర్ 23న స్థానిక ఆయుష్ వింగ్స్ హాస్పిటల్, జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లిలో జరిగే ఈ మెగా హెల్త్ ఆయుర్వేద క్యాంప్‌ను పెద్దపల్లి జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.?ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ జి.ఎన్. అరుణ, ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి. శోభారాణి, వైద్యాధికారులు డాక్టర్ కె. అమర్‌నాథ్, డాక్టర్ వి.మారుతి, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్. విద్యాసాగర్,తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బలరాం జయంతి వేడుకలు

-ఘనంగా రైతు దినోత్సవం



నంగునూరు, సెప్టెంబర్ 21(తెలంగాణ పత్రిక):

భగవాన్ బలరాం జయంతిని పురస్కరించుకుని సిద్ధిపేట పేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో సోమవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగుర వేశారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రైతుల ఐక్యతతోనే వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. భగవాన్ బలరాం రైతులకు స్ఫూర్తిదాయకమని నాయకులు తెలిపారు. భగవాన్ బలరామ జయంతిని రైతు దినోత్సవంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యులు హాజరయ్యారు. రైతు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు నాయకులు పందిళ్ల మోహన్ రెడ్డి, డాకూరి శ్రీనివాస రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు జీడిపల్లి రజనీకర్ రెడ్డి, కట్కూరి భూపాల్ రెడ్డి, సతీశ్ గౌడ్, తుపాకుల నరేశ్, భాస్కర్, రాములు, పొలాని కృష్ణ ప్రసాద్, మధుకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతులు పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాలని నిర్ణయించారు.

# మొగుళ్లపల్లి మండల ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ నూతనకమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

-అధ్యక్షుడుగా లింగంపల్లి తిరుపతి..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (తెలంగాణపత్రిక) సెప్టెంబర్, 21



జయశంకర్ భూపాలా పల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన కమిటీని సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నిర్వహించిన సభ్యుల సమావేశంలో అసోసియేషన్ బలోపేతానికి, వ్యాపారులు మరియు రైతుల సంక్షేమానికి కృషి చేసేందుకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అధ్యక్షలు గా లింగంపల్లి తిరుపతి ఉపాధ్యక్షులు వేముల భాస్కర్ రావు, ప్రధాన కార్యదర్శి తిప్పరపు బాపురావు కోశాధికారి బేంకరి కృష్ణాజి సహాయ కార్యదర్శ ఎరుకల రమణయ్య ను వికగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు లింగంపల్లి తిరుపతి మాట్లాడుతూ, తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ఫెర్టిలైజర్ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి, రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు నూతన కమిటీ ఎల్లవేళలా కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, ఫర్టిలైజర్ షాపు యజమానులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

తానూర్:21సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండలంలోని ఎల్వి, ఝరి(బి) గ్రామంలో ఇటీవలే అనారోగ్య కారణాలతో మృతి చెందిన, కుటుంబాలను ఎమ్మెల్యే పవర్ రామారావు పాటిల్ సోమవారం పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆకుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ఎమ్మెల్యే వెంట జనరల్ సెక్రెటరీ యాతాలం చిన్నారెడ్డి, తానూర్ మండల బీజేపీ అధ్యక్షులు పూంద్ర లక్ష్మణ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శివాజీ పాటిల్, బిజెపి మైనార్టీ మోర్చ జిల్లా కార్యదర్శి అల్తాఫ్, కోలూరు గ్రామ సర్పంచ్ మాధవరావు, ఎల్వి సర్పంచ్ ఈర్వంత్ ,కిసాన్ మోర్చా డిస్ట్రిక్ట్ సెక్రటరీ కృష్ణ, మాజీ సర్పంచ్ చక్రు పాటిల్, దేవిదాస్ పాటిల్, బండారి సోమనాథ్, బొడ్డోళ నాగన్న, మాజీ ఉప సర్పంచ్ జే రాముల్, బీజేపీ నాయకులు సగ్గం దిగంబర్, బిజెపి బూత్ అధ్యక్షులు గొడుగు నాగేష్ తదితరులు ఉన్నారు.

# ఆకట్టుకున్న నృత్యాలు

తానూర్:21సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)





మండలంలోని భోసి గ్రామంలో కొలువుదీరిన శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుని సన్నిధిలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వినాయకుడి ఉత్సవాల సందర్భంగా విద్యార్థుల జానపద, సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు. చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పాఠశాల ప్రధాన చార్యులు బండారుదత్తత్రి తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



తానూర్:21సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని కోలూర్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి ఇటీవలే మృతి చెందారు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీఎంపిపి బామ్ని రాజన్న,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,కోలూరు తండా సర్పంచ్ నిర్మల గణేష్ ,జై ధర్మేందర్ మాజీ సర్పంచ్ తులసిరామ్, నాయకులు భూమా రెడ్డి, సురేష్ పటేల్, శంకర్ పటేల్, పుల్లిక్, శ్రావణ్, షేక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 21:





రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, డి ఎఫ్ ఓ వికాస్ మీనా తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు. జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా భూసేకరణను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవార్డు జారీ చేసిన తరువాత కూడా చాలా కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక మొత్తంలో పరిహారం కోరుతున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, ఇతర పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ కృష్ణ వేణి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలి








-2026--27లో భూసేకరణకు రూ.6 వేల కోట్ల నిధులు విడుదల
-ఇప్పటికే రూ.2,550 కోట్లు విడుదల.
-లబ్ధిదారులకు పరిహారం చేరేలా చర్యలు చేపట్టాలి
-అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులు తక్షణమే పూర్తి చేయాలి
-భూసేకరణకు ప్రత్యేక అధికారులను నియమించి, ప్రతి వారం పురోగతిపై సమీక్షించాలి
-రైతులతో సంప్రదింపులు జరిపి నిబంధనల ప్రకారం, మార్కెట్ విలువకు సమీపంగా పరిహారం అందించాలి
-నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన.రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,
-సీఎస్ సంజయ్ జాజు

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్-21 ( తెలంగాణ పత్రిక )

రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,**

రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు.

జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా భూసేకరణను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు.

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,**

ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవార్డు జారీ చేసిన తరువాత కూడా చాలా కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ,**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక మొత్తంలో పరిహారం కోరుతున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

-వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

జగిత్యాల, సెప్టెంబర్ 21(తెలంగాణ పత్రిక):

రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ అటవీ భూముల పరిహారం ఆర్.అండ్.ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ అటవీ భూముల పరిహారం పునరావాసం--పునరావాస పునరుద్ధరణ పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ అటవీ భూముల పరిహారం ఆర్అండ్ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం 6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే 1,050





కోట్లు మరోసారి 1,500 కోట్లు కలిపి మొత్తం 2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు. జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన 2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండ పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కలికోట సూరమ్మ ప్రాజెక్టుకు 35.50 కోట్లు కేటాయించగా ఇప్పటి వరకు రూ.8 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన 27.50 కోట్లను లబ్ధిదారులకు చెల్లించే ప్రక్రియ కొనసాగుతోందని మరో 10 రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని వివరించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు మెయిన్ కెనాల్ పనులకు రూ.20 కోట్లు మంజూరయ్యాయని ప్రస్తుతం పీడీ ప్రక్రియ పురోగతిలో ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పరిహారం చెల్లింపులు ఇతర పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత, ఆర్.డి.ఓ లు ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ --2026పై రానున్న 30 నుంచి 40 రోజులు ప్రత్యేక దృష్టి సారించాలి



-ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

-అక్టోబర్ 25లోపు అన్ని ప్రక్రియలు పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-21 ( తెలంగాణ పత్రిక )

ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో భాగంగా రానున్న 30 రోజులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డిఆదేశించారు. ఎస్ఐఆర్--2026 కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీరాములు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,ప్రస్తుతం ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, వీటి పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిపై తదుపరి చర్యలు చేపట్టి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. చివరి నిమిషం వరకు ఫారం-6, 7, 8 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ముందుగానే పరిష్కరించాలని స్పష్టం చేశారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ప్రతి బీఎల్ఓకు నిర్దిష్ట లక్ష్యాలను కేటాయించి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అక్టోబర్ చివరి వారంలోగా అనామలీస్, ఇతర మ్యాపింగ్‌కు సంబంధించి ఓటర్లకు జారీ చేయాల్సిన నోటీసులు, వాటి పరిష్కార ప్రక్రియలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు.ఎస్ఐఆర్--2026కు సంబంధించిన అన్ని పనులను 25-10-2026లోపు పూర్తి చేయాలని, చివరి 10 రోజులను చివరి క్షణంలో అవసరమయ్యే సవరణలు, ఇతర ప్రక్రియల కోసం



కేటాయించుకోవాలని ఆదేశించారు.ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా అందజేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఫారం-6తో పాటు అవసరమైన డిక్లరేషన్, సంబంధిత పత్రాలను సమర్పించేలా అర్హులైన ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేసే నోటీసులను బీఎల్ఓలు మాత్రమే పంపిణీ చేయాలని, బీఎల్ఏలను నోటీసుల పంపిణీ ప్రక్రియలో పాల్గొననివ్వకూడదని స్పష్టం చేశారు. అవసరమైన సందర్భాల్లో బీఎల్ఏలు ఇళ్లను గుర్తించడంలో సహకరించవచ్చని తెలిపారు. బీఎల్ఏ ద్వారా నోటీసులు పంపిణీ చేసినట్లు గుర్తిస్తే సంబంధిత బీఎల్ఓపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, విదేశాల్లో ఉన్న ఓటర్ల తరఫున వారి కుటుంబ సభ్యులు విచారణకు హాజరై సంబంధిత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. ఈ విషయంపై బీఎల్ఓలు సంబంధిత ఓటర్లకు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు.బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని




సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కారం వంటి ప్రతి ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు.అక్టోబర్ 25 గడువును దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని, చివరి దశలో పనులు పేరుకుపోకుండా ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో, ఏఈఆర్ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపంలో పుప్పాల భాస్కర్ ప్రత్యేక పూజలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:

సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్‌నగర్ కాలనీలో తాటి రవికుమార్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సిఎంసి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా మండపానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పుప్పాల భాస్కర్ పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, కమిటీ సభ్యులు బస్వరాజు, నరహరి, లక్ష్మణ్, శేషు, నగేష్, కుమార్, శేఖర్‌గౌడ్, సాయి, సుజి, కృష్ణ తదితరులతో పాటు రోహన్ కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైనిక్,నవోదయ,కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి

-ప్రజావాణిలో కలెక్టర్ కు విన్నపం



ముధోల్: 21సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లాలో సైనిక్ స్కూల్, జవ హర్ నవోదయ విద్యాలయం, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయా లని ఎంఎస్ఎఫ్ (మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్) స్టేట్ కన్వీనర్, నిర్మల్ జిల్లా అధికార ప్రతినిధి గాడేకర్ మహేశ్వర్ సోమవారం ప్రజావాణి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు కలిసి వినతిపత్రం అందజేశారు.జిల్లా లో ఇప్పటి వరకు సైనిక్ స్కూల్, జవహర్ నవోదయ విద్యాలయం, కేంద్రీయ విద్యాలయం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థలను జిల్లాలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఎంతో ప్రయోజనం ఉందన్నారు. అదేవిధంగా ముధోల్ లో అద్దె భవనంలో కొనసాగుతున్న ఎస్సీ బాలికల హాస్టల్ కు నూతన భవనం మంజూరు చేయాలన్నారు. ముధోల్ లో ఇంటర్మీడియట్ విద్యా ర్థులకు మేనేజ్మెంట్ ఎస్సీ హాస్టల్ ఏర్పాటు చేస్తే సుదురు ప్రాంతాల విద్యార్థులకు ఎంతో ఆసరాగా ఉంటుందని పేర్కొన్నారు. కావున విద్యార్థుల భవిష్యత్తు దృశ్య త్వర లోనే డిమాండ్లను పరిష్కరించాలని వినతి పత్రం లో కోరారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు అధికారులు స్పందించి పరిష్కారం చూపాలి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



జయశంకర్ భూపాలపల్లిజిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్,21

జయశంకర్ భూపాలపల్లి సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ప్రజలు వివిధ సమస్యలపై మొత్తం 68 దరఖాస్తులను అందచేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశామని, పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. సమస్యలను వారంలోగా పరిష్కరించి, చేపట్టిన చర్యల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. ప్రజల అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట సమస్యలు పరిష్కరించాలి




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:

జగద్గిరిగుట్టలో నెలకొన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, ప్రాంత అభివృద్ధికి సహకరించాలని సీపీఐ నాయకులు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. జగద్గిరిగుట్టలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఏర్పాటు చేయాలన్న తమ దీర్ఘకాలిక డిమాండ్ సాకారమైందని, ఇదే స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీపీఐ ఆధ్వర్యంలో నాయకులు డిప్యూటీ కమిషనర్‌ను కలిసి సన్మానించారు. అనంతరం జగద్గిరిగుట్టలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటిని ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని కోరారు. ప్రాంత అభివృద్ధి కోసం సీపీఐ నిరంతరం ప్రజల తరపున పనిచేస్తుందని తెలిపారు. అధికారులు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములై జగద్గిరిగుట్టను మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏసురత్నం, మండల సహాయ కార్యదర్శి హరినాథ్‌రావు, రాములు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, యువజన సంఘం కార్యదర్శి కీర్తి, సీపీఐ నాయకులు సదానందం, సహదేవరెడ్డి, కే.వెంకటేష్, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో సొంటిరెడ్డి పున్నారెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీల్లో నిర్వహించిన గణేష్ పూజలు, అన్నదాన కార్యక్రమాలు, శోభాయాత్రల్లో సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో కాలనీ వాసులతో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. శోభాయాత్రల్లోనూ పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీలకు చెందిన భక్తులు, నిర్వాహకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏరియా వర్క్‌షాప్‌లో ఏసీఈ కంపెనీ ఎస్కార్ట్ ప్రారంభించిన జీఎం కృష్ణయ్య



తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(సెప్టెంబర్21):

సింగరేణి ఇల్లందు ఏరియా వర్క్‌షాప్‌లో ఏసీఈ కంపెనీకి చెందిన ఎస్కార్ట్ వాహనం ప్రారంభోత్సవం సోమవారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ఎస్కార్ట్ వాహనానికి ప్రత్యేకపూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ఎస్కార్ట్ వాహనాన్ని జీఎం ప్రారంభించారు. అనంతరం జీఎం స్వయంగా ఎస్కార్ట్‌ను నడిపి పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎస్కార్ట్ వాహనాన్ని అత్యంత జాగ్రత్తగా అప్రమత్తంగా నడపాలని సూచించారు. వాహనం నడిపే సమయంలో పరిసరాలను గమనిస్తూ భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. వాహనం సక్రమంగా పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని, ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వాహనాలను వినియోగించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఇడయం లక్ష్మణమూర్తి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామదాసు, డీజీఎం వర్క్‌షాప్ నాగరాజునాయక్, ఏరియా స్టోర్ ఆఫీసర్ నాగేశ్వరరావు, పర్చేస్ అధికారి దిలీప్ కుమార్, ఈఈ దేవేందర్ నాయక్, ఫోర్‌మెన్లు, ఎలక్ట్రిషియన్లు, ఫిట్టర్స్, కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, అప్రెంటిస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి







-రాష్ట్ర షెడ్యూల్ కులాల,తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.
-భద్రాద్రి జిల్లా పవిత్రమైన ప్రాంతం.
-శ్రీసీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయి.
-అధికారుల నుంచి వివరాలు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నివేదిక అడిగి తెలుసుకున్న రాష్ట్ర కమిషన్ చైర్మన్.
-భద్రాద్రి గిరి మార్ట్ ఏర్పాటు ఆదర్శంనీయం.
-ఐటీడీఏ పీవో రాహుల్ ను అభినందించిన కమిషన్ చైర్మన్.
-జిల్లా ఐ.డీ.ఓ.సీ లో ల్యాండ్, సర్వీస్( ఆర్.ఓ.ఆర్), అట్రాసిటీస్ అంశాలపై ముగ్గురు కమీషన్ సభ్యులతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం.
-న్యాయంకోసం వచ్చిన ఎస్సీ, ఎస్టీ బాధితుల నుంచి దరఖాస్తులను స్వీకరించి అధికారులకు రిఫర్ చేసిన రాష్ట్ర కమిషన్ చైర్మన్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21

ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తూ, రక్షణ చట్టాలను రూపొందించిందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల, తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం భద్రాద్రి జిల్లా ఐ.డీ.ఓ.సీ లో ల్యాండ్, సర్వీస్( ఆర్.ఓ.ఆర్), అట్రాసిటీస్ అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం ముగ్గురు కమీషన్ సభ్యులతో కలిసి నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలోనే విస్తీర్ణంలో అతి పెద్ద ఏజెన్సీ జిల్లా భద్రాద్రి జిల్లా అని గుర్తుచేశారు. కమిషన్ సమావేశానికి జిల్లాకు రెండోసారి రావడం జిల్లా అధికారులు ఘనస్వాగతం పలకడం మర్చిపోలేని సంఘటనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, వాటిని అందిపుచ్చుకొని ఆర్థికంగా దినదినాభివృద్ధి చెందాలని సూచించారు. వివిధ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీల భూమి సమస్యలు, బ్యాక్ లాగ్ పోస్టులు వివరాలు, ఉద్యోగులు రక్షణ కోసం చట్టాలను, రోస్టర్ విధానాలు,రూపొందించి వాటిని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిషన్ చర్యలు చేపడుతుందని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల పైన ఉద్యోగులపైన ఎటువంటి వేధింపులు కానీ చిత్రహింసలు గాని ఇబ్బందులు గురి చేసిన శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషన్ చైర్మన్ హెచ్చరించారు. న్యాయం కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ బాధితులకు ఎఫ్.ఐ.ఆర్, చార్జిషీట్, కమిషన్, కంపన్సేషన్ వరకు పారదర్శకంగా ఉండేందుకు అధికారులు పనిచేయాలని ఆదేశించారు. భద్రాద్రి జిల్లాకు శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని, ఎన్నీ సమస్యలు ఉన్న వాటి పరిష్కారం ఆ రాములోరి దయ వలన సత్వరమే తీరిపోతాయని కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు. దక్షిణ అయోధ్యగా పేరు గడించిన భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం ఎంతో భాగ్యమన్నారు. అదేవిధంగా వివిధశాఖల అధికారుల నుంచి వివరాలు తోపాటు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నివేదిక రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో భద్రాద్రి జిల్లా పోలీస్ శాఖ నివేదికను కమిషన్ చైర్మన్ అడుగగా 2014 నుంచి ఇప్పటివరకు జిల్లాలో 1115 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయాయని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివరించారు. అందులో 51 కేసులు ప్రస్తుతం విచారణలో ఉన్నాయని, వాటిలో 20 కేసులో చార్జింగ్ చార్జిషీట్ చేశామని, రెండు హైకోర్టు స్టేలు ఉండగా, 9 కేసులు లీగల్ ఒపీనియన్ కోసం ఉన్నాయని, 20 పెండింగ్ కేసులు ప్రస్తుతం ఉన్నట్లు జిల్ల్ ఎస్పీ వివరించారు. ఈ క్రమంలోనే జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ, జిల్లా పంచాయతీ, డీ.ఆర్.డీ.ఓ, ఎస్సీ కార్పొరేషన్, గురుకులాల, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా ప్రజా పరిషత్, ఉపాధి శాఖ మున్సిపల్ శాఖ, వ్యవసాయ శాఖ, పరిశ్రమలు, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఎక్సైజ్ జ్యోతిరావు పూలే డిసిఓ, జిల్లా రెవెన్యూ, ఫారెస్ట్, ఐటీడీఏ లో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలు ఉద్యోగుల సమస్యలు ప్రస్తుతం ఉన్న ఉద్యోగుల సంఖ్య భర్తీ కానీ బ్యాక్లాగ్ పోస్టుల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ ల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని వారి అభ్యున్నతే లక్ష్యంగా వివిధ పథకాల అమలుకు కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, సిడిపివోలు సమన్వయంతో జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ల సమస్యల పరిష్కారానికి న్యాయం కోసం ఎదురుచూస్తున్న బాధితుల కోసం పని చేయాలని ఆదేశించారు. భద్రాద్రి గిరి మార్ట్ ఏర్పాటు ఆదర్శంనీయమని కమిషన్ చైర్మన్ భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ను అభినందించారు. గిరిజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో వారి సాంప్రదాయ వృత్తి ప్రోత్సహించే ఉద్దేశంలో భాగంగా భద్రాచలంలో ఈ గిరిమార్టును ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. వారి ఉత్పత్తులు ను ఏర్పాటు చేసి, గిరిజనుల జీవనశైలి విధి,విధానాలను కళ్ళకు కట్టే విధంగా చూపించిన మ్యూజియం అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. వారు ఉత్పత్తి చేసిన వస్తువులను మార్కెటింగ్ చేస్తు ప్రోత్సహిస్తు చర్యలు చెప్పట్టడం, ఇలాంటి మార్పులను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం న్యాయంకోసం వచ్చిన ఎస్సీ, ఎస్టీ బాధితుల నుంచి కమిషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్,నీలాదేవి,డీ.బీ.ఎఫ్ శంకర్ లతో కమిషన్ చైర్మన్ వెంకటయ్య దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు రిఫర్ చేసి ఎటువంటి నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించకుండా తక్షణమే సమస్యలు పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తొలుత రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు భద్రాద్రి పోలీస్, ఏ.ఆర్ విభాగాల ఆధ్వర్యంలో గాడ్ ఆఫ్ హనర్ ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వేణుగోపాల్, భద్రాచలం ఐటిడిఏ పి.ఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,డీ. ఆర్.ఓ పద్మావతి, సిపిఓ సునీత, జిల్లా షెడ్యూలు కులముల అధికారిని శ్రీలత, కార్పొరేషన్ ఈ.డీ ఉపేందర్,జడ్పీ సీఈఓ నాగలక్ష్మి,డీపీఓ అనూష, డీ.ఏ.వో బాబురావు, విద్యుత్ శాఖ ఈ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 21 ( తెలంగాణ పత్రిక )





అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ,అదనపు కలెక్టర్ శ్రీరాములుతో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగుండం మండలం గోదావరిఖని సిక్కు వాడకు చెందిన మేదరి లలిత తన కూతురు మేదరి సౌజన్య తన పేరు మీద ఉన్న ఇల్లును రిజిస్ట్రేషన్ చేసుకొని తమ బాగోగులు చూసుకోకుండా ఇంటి నుంచి వెళ్లిపోవాలని వేధింపులకు గురి చేస్తున్నారని, దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెద్దపల్లి మండలం గుర్రంపల్లి గ్రామానికి చెందిన పైడిపండ్ల తిరుపతమ్మ గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సబ్సిడీ అమలు కోసం దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమాన్పూర్ మండలానికి చెందిన చాట్ల అనూష తాము నిరుపేద కుటుంబానికి చెందిన వారమని తమకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు తీసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన జె.కృష్ణయ్య గ్రామ శివారులోని సర్వేనెంబర్ 56 లో గల భూమి సాదా బైనామ అమలు గురించి కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మంథనికి రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ చట్టాలకు తూట్లు డీఎఫ్ఓ కి ఫిర్యాదు చేసిన శ్రీరాం మందిర్ ఆలయ పరిరక్షణ కమిటీ

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)




గుడిహత్నూర్ మండలం ఉమ్రి (బి) శివారు అటవీ భూమిలో అక్రమ నిర్మాణం, చెట్ల విధ్వంసంపై డీఎఫ్ఓ కి ఫిర్యాదు చేసిన శ్రీరాం మందిర్ ఆలయ పరిరక్షణ కమిటీ ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం ఉమ్రి (బి) శివారులోని శ్రీరాం మందిర్ సమీప అటవీ భూమిలో మహారాష్ట్రకు చెందిన అర్జున్ నారాయణ్ హల్నోర్ అర్జున్ శాస్త్రి అటవీ చట్టాలు ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణం చేపట్టాడు. అటవీ శాఖ అనుమతి లేకుండా శాశ్వత కట్టడం నిర్మిస్తూ, విలువైన చెట్లను నరికి, జెసిబి లతో గ్రావెల్, మొరం అక్రమంగా తవ్వుతున్నాడు. దీనిపై శ్రీరాం మందిర్ ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయం, ఆదిలాబాద్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎఫ్ ఆర్ ఓ తో స్పాట్ ఇన్స్పెక్షన్ చేయించి క్రిమినల్ కేసు నమోదు చేసి, అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీ కోట్నాక రాము మహరాజ్, ఉమ్రి (బి) సర్పంచ్ ఆర్క భరత్ కుమార్, సోయంగూడ సర్పంచ్ ఉర్వేత బాపురావు, సూర్యగూడ సర్పంచ్ షేక్ నజియా-రహీం, ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్, ఉమ్రి (బి) మాజీ సర్పంచ్ సోయం బోజ్జు, ఉర్వేత రోహిత్, కుంర అచ్చుంత్ రావు పటేల్, కోట్నక పరమేశ్వర్, గేడం భరత్, వేడ్మ రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు అధ్యాపకులే మార్గదర్శకులు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. 2025--26 విద్యా సంవత్సరంలో ఒకేషనల్, ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు, వారి విజయానికి కృషి చేసిన అధ్యాపకులను గురుపూజోత్సవం సందర్భంగా కేయం.పాండు మెమోరియల్ ఒకేషనల్ కళాశాల వేదికగా ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని



నిర్దేశించుకుని, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమనే నమ్మకంతో విద్యాభివృద్ధికి కృషి చేసిన తన తండ్రి, మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత కేఎం.పాండు పేరు మీద ఏర్పాటు చేసిన కళాశాలలో విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా ఉత్తమ ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్న కళాశాల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కళాశాలను మరింత అభివృద్ధి చేసి, విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.రాజు, వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్, వెలుగు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ నారాయణరావు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలి

-రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్, 21

నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2026--27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణ కోసం రూ.6 వేల కోట్లు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, తాజాగా మరో రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధులు అర్హులైన లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నిధుల కొరత లేదా ఇతర కారణాలతో చెల్లింపులు ఆలస్యమవుతున్న చోట అదనపు నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో రైతులతో నేరుగా చర్చించి



వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని మంత్రి సూచించారు. నిబంధనల ప్రకారం భూసేకరణ చేపడుతూ, రైతులకు ఇబ్బంది జరగకుండా మార్కెట్ విలువకు సాధ్యమైనంత మేరకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూసేకరణకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా అవసరమైన భూసేకరణను ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి సమస్యలు ఎదురైతే భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. పరిహారం చెల్లింపుల్లో జాప్యం జరిగితే ప్రజలకు ఇబ్బందులు వస్తాయని తెలిపారు. చెల్లింపులపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భూసేకరణ పురోగతిపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులను గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణ, పరిహారం చెల్లింపులు, ఇతర పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, ఎస్డీసి రమేష్, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల్లో కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు చంద్రగిరినగర్, మారుతీనగర్, సంజయ్‌గాంధీనగర్ ప్రాంతాల్లోని గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, వెలుగులు నిండాలని కోరుకున్నారు. అనంతరం మండపాల నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.





అదేవిధంగా గాజులరామారం పరిధిలోని మెట్కన్‌గూడలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ హీరాలాల్ స్వీట్ హౌస్ ప్రారంభోత్సవానికి కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై దుకాణాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు మార్వాడీ సంప్రదాయ పద్ధతిలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ దుకాణ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన స్వీట్లు అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో గణేష్ మండపాల నిర్వాహకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 19, 25వ వార్డుల్లో ఘనంగా పోషణ మాసం ఉత్సవాలు

జగిత్యాల పట్టణం, తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 21.

జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని 19వ,25వ వార్డుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. 19వ వార్డు కౌన్సిలర్ ఏనుగుల లావణ్య రాజేందర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు.సీడీపీవో జయప్రద మాట్లాడుతూ, మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు.గర్భిణులు, బాలింతలు,చిన్నారులు పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యకరంగా ఎదిగేలా చూడవచ్చని వివరించారు.గర్భిణులు, బాలింతలు ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే



భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో చిన్నారులకు అన్నప్రాశన,గర్భిణులకు శ్రీమంతాల కార్యక్రమాలను నిర్వహించారు.సూపర్‌వైజర్ స్వరూపరాణి, గ్రామ పెద్ద సామల రాజశేఖర్,వార్డు అధికారి, ఆశ కార్యకర్త,ఆర్‌పీ, అంగన్‌వాడీ టీచర్లు మాధవి, కళ్యాణితో పాటు అధిక సంఖ్యలో తల్లులు, పిల్లలు,తండ్రులు పాల్గొన్నారు.

# గణేష్ అన్నప్రసాద కార్యక్రమానికి జేకే శేఖర్‌యాదవ్‌కు ఆహ్వానం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:




పంచముఖి సభ్యుల ఆధ్వర్యంలో శివానగర్‌లో నిర్వహించనున్న గణేష్ అన్నప్రసాద కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జేకే శేఖర్‌యాదవ్, అర్థిక్ యాదవ్‌లను నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించారు. సెప్టెంబర్ 22 మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి ఆల్విన్‌కాలనీలోని శివానగర్ 'ఏ' కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

తెలంగాణ తొలి తరం ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని గాంధీ భవన్‌లో ఆయనకు ఘన నివాళులర్పించారు. బాపూజీ చిత్రపటానికి టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకుని, జీవితాంతం రాష్ట్ర సాధన కోసం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి: ఐటీడీఏ పీఓ



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 21:

ఏటూరునాగారం కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ లెనిన్ వత్సల్ గిరిజనుల నుంచి దరఖాస్తులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన దర్బార్‌లో స్వీకరించిన దరఖాస్తులను తక్షణ ప్రాధాన్యతతో పరిశీలించి, సత్వర పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడీ జనార్ధన్, ఏపీఓ దామోదర స్వామి, ఏఓ అనిల్ కుమార్, ఈఈ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి టీ షాప్ ప్రారంభం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:

మల్లంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ గణపతి టీ షాప్, మౌనిక టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నిజాంపేట సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కొలన్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలేశ్వర్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరై నూతన హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు హోటల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ లక్ష్మీ గణపతి టీ షాప్, మౌనిక టిఫిన్ సెంటర్ నాణ్యమైన ఆహార పదార్థాలను అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందాలని, వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, హోటల్ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలి

-అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 21

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమ ంలో భాగంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజలను ంచి ఆర్జీలను స్వీకరించారు. అందులో భూభారతి 36, పెన్షన్లు 10, ఇందిరమ్మ ఇల్లు 10, ఇతర 34 మొత్తం 90 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను శాఖల వారీగా పరిశీలించి పరిష్కారం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుంకిమెట్లలో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం



బొంరాస్ పేట్ - తెలంగాణ పత్రిక:

బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో శ్రీ వీరభద్రేశ్వర గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తుల కోసం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన భక్తులు, యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఉత్సవ సమితి సభ్యులు భక్తుల కోసం అన్నప్రసాదాన్ని సిద్ధం చేసి, వచ్చిన ప్రతి ఒక్కరికీ క్రమబద్ధంగా వడ్డించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలకు గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీని కలిసిన మహిళా కమిషన్ చైర్ పర్సన్



కామారెడ్డి, సెప్టెంబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని సోమవారంరాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 24న నిర్వహించనున్న తన పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా షబ్బీర్ అలీని నేరెళ్లశారద ఆహ్వానించారు.

## ఆరేపల్లి ఉప సర్పంచ్ కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం ఆరేపల్లి గ్రామ ఉప సర్పంచ్ గుడికందుల భూమిరెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దామెర సత్యం, అన్నాడి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, బద్దం హనుమంత రెడ్డి, ఎల్లోజీ, కమటం రాజిరెడ్డి, సర్పంచ్ మోహన్ రావు తదితరులు ఉన్నారు.

# యువ టూరిజం క్లబ్ మండల స్థాయి పోటీలు

నంగునూరు, సెప్టెంబర్ 21(తెలంగాణ పత్రిక):

పాఠశాల విద్య, పర్యాటక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో యువ టూరిజం క్లబ్ మండల స్థాయి పోటీలు సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఏడో తరగతి నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. తెలంగాణ, భారతదేశ పర్యాటక ప్రదేశాలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసేలా ఈ పోటీలను నిర్వహించారు. నాటకాలు, నృత్యాలు, ఉపన్యాసాలు, పోస్టర్ తయారీ, పర్యాటక అంశాలపై ప్రజెంటేషన్లు వంటి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నెల 19న పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో విజేతలైన విద్యార్థులకు మండల స్థాయి పోటీలు జరిగాయి. మండల పరిధిలోని ఉన్నత



పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. మండల స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులకు ఈ నెల 23న జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తారని ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, నంగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, నంగునూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివకోటి, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.



అక్కెనపల్లి ఆదర్శ పాఠశాల, నంగునూరు జూనియర్ కళాశాల, నర్మెట్ట కేజీబీవీతో పాటు వివిధ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పర్యాటకం, సంస్కృతి పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ పోటీలు దోహద పడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# మైనారిటీ విభాగం బలోపేతానికి ఐక్యంగా ముందుకు సాగాలి

-ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ షాహిద్ అలీ
-ఇచ్చోడలో వివిధ మండలాల మైనారిటీ నాయకుల సమావేశం
-నూతన మండల అధ్యక్షులు, కార్యవర్గాల ఏర్పాటుపై చర్చ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)

నేడు ఇచ్చోడ మండల కేంద్రంలో వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ షాహిద్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్‌మెంట్‌ను మరింత బలోపేతం చేసే అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా వివిధ మండలాలకు నూతన మైనారిటీ మండల అధ్యక్షుల ఎంపిక, మండల కార్యవర్గాల ఏర్పాటు, పార్టీ కార్యక్రమాల్లో మైనారిటీ నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యం వంటి అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు మైనారిటీ విభాగాన్ని గ్రామస్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి వరకు పటిష్టంగా నిర్మించేందుకు నాయకులు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ సంస్థాగతంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం చైర్మన్ షాహిద్ అలీ



పేర్కొన్నారు ఈ సమావేశంలో బోథ్ నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ ముస్తఫా,మాజీ సిరికొండ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్,మాజీ బోథ్ అసెంబ్లీ అధికార ప్రతినిధి యండి సద్దాం,సీనియర్ నాయకులు బోథ్ మండల ప్రధాన కార్యదర్శి అబుద్,మాజీ ఎంపిటీసీ జాహిద్ మొహియుద్దీన్,సీనియర్ నాయకులు మొహమ్మద్,మహబూబ్,షేక్ యూసఫ్,సాదిక్, మజీద్ ఖాన్,మాజీ మండల మైనారిటీ చైర్మన్ అబ్దుల్ రషీద్,షేక్ ఇక్బాల్, షఫీ,హాసన్,వహీద్, ఆత్మ డైరెక్టర్ రహిమొద్దీన్,మాజీ ఏఎంసీ డైరెక్టర్ అబ్రార్,సయ్యద్ సల్మాన్, అలీం,ఖాజా భాయి,షేక్ తాజముల్ వివిధ మండలాల మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా వినాయకుని మండపం వద్ద కుంకుమ పూజ

శంకరపట్నం సెప్టెంబర్21 ( తెలంగాణ పత్రిక )

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని ఎనిమిదో వార్డ్ పరిధిలోని రామ్ సేన గ్రూప్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి మండపం వద్ద మహిళలు కుంకుమ పూజ కార్యక్రమాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.మహిళల భక్తి, పూజా కార్యక్రమాలతో



కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.సాయంత్రం అన్నప్రసాద కార్యక్రమం



నిర్వహించి,నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పూర్తయిన ఎస్ఐఆర్ సర్వే నోటీసులపై విచారణ

-దర్గపల్లి గ్రామంలో వంద శాతం పూర్తి

నంగునూరు, సెప్టెంబర్ 21(తెలంగాణ పత్రిక):

ఎస్ఐఆర్ సర్వేలో భాగంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం దర్గపల్లిలో అందజేసిన నోటీసులకు సంబంధించి విచారణ, వివరాల పరిశీలన ప్రక్రియను వంద శాతం పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచి పెంబర్ల శైలజ రమేశ్ తెలిపారు. నోటీసుల్లో పేర్లు ఉన్న వ్యక్తుల వివరాలను సంబంధిత అధికారుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఆమె పేర్కొన్నారు. నోటీసులకు సంబంధించిన వివరాలు, అవసరమైన ఆధారాలను పరిశీలిస్తూ నిర్ణీత విధానంలో విచారణ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో ఈ ప్రక్రియను ఎలాంటి లోపాలకు తావు లేకుండా నిర్వహించినట్లు సర్పంచి వెల్లడించారు. ప్రతి వ్యక్తి వివరాలను



పరిశీలించి, అవసరమైన విచారణను నిర్వహించిన అనంతరం ప్రక్రియను పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి అధికారులతో కలిసి గ్రామ సర్పంచి పెంబర్ల శైలజ రమేశ్, బూత్ స్థాయి అధికారి స్వరూప, గ్రామ పంచాయతీ అధికారి రమేశ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, రెవెన్యూ సిబ్బంది, వార్డు సభ్యులు నరసింహారెడ్డి, గౌడుగు ప్రసాద్, కొల్ల నవీన్ రెడ్డి, డీలర్ ఆనంద్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు



తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ సర్వేకు సంబంధించి దర్గపల్లి గ్రామంలో నోటీసులు అందుకున్న వ్యక్తుల వివరాల పరిశీలన, విచారణ ప్రక్రియ పూర్తిగా ముగిసిందని సర్పంచ్ పెంబర్ల శైలజ రమేశ్ తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ సవరించాలి

-ప్రజావాణిలో వినతి పత్రం అందించిన ఎస్సీ నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రజావాణిలో ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ సవరించాలని ఎస్సీ నాయకులు అధికారులకు వినతి పత్రం అందించారు, ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎగదండీ అర్జున్, సీనియర్ నాయకులు మల్లెల రాజువీర్ రెడ్డిమల్ల రాజనర్సు, కోళ్ల మద్ది సర్పంచ్ ఎడబోయిన దిలీప్ మండల ఉపాధ్యక్షులు పల్నాటి




దేవరాజు, మంత్రి అంజయ్య ,కరికే బాబు దోసల శంకర్ తదితరులు పాల్గొన్నారు



# దర్గపల్లి ప్రభుత్వ పాఠశాలకు దాతల చేయూత





-క్రీడా దుస్తులు, గుర్తింపు కార్డులు, బెల్టులు, నీటి శుద్ధి యంత్రం, రేకుల అందజేత

నంగునూరు, సెప్టెంబర్ 21(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం దర్గపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. దర్గపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పలువురు దాతలు వివిధ సామగ్రిని అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించారు. నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి పాఠశాల వంటగదికి రేకులను అందించారు. మేదిని మహేందర్ రెడ్డి నీటి శుద్ధి యంత్రం, విద్యుత్ పంకాల(ఫ్యాన్ల)ను అందించారు. మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు జాప శ్రీకాంత రెడ్డి విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. పుల్లూరు వెంకటేశం విద్యార్థులకు గుర్తింపు కార్డులు, బెల్టులను అందజేశారు. పదిరే నరసింహారెడ్డి పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో దాతలను ఘనంగా సన్మానించారు

**పది నుంచి 43కు పెరిగిన విద్యార్థుల సంఖ్య**

దర్గపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం అభినందనీయమ మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. గత సంవత్సరం పాఠశాలలో కేవలం పది మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 43 మందికి చేరడం సంతోషకరమైన విషయమన్నారు. విద్యార్థుల సంఖ్య పెరగడానికి కృషి చేసిన గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని అన్నారు. పాఠశాలకు అవసరమైన వస్తువులను అందించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు దాతలు తోడ్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి సహకారం మరింత కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమాజం భాగస్వామ్యం కావాలని కోరారు.

**ప్రభుత్వ బడి బలోపేతానికి పూర్తి సహకారం**

మాట్లాడుతూ దర్గపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారానికి సర్పంచి పెంబర్ల శైలజ రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

**విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి**

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు సహకరించడం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందితే వారి అభ్యసన మరింత మెరుగు పడుతుందని అన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యలో రాణించడంతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లో కూడా ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు.

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి**

ఈ సందర్భంగా మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. అందుకే విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. పాఠశాల అభివృద్ధి సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.

**దాతలకు ఘన సన్మానం**

పాఠశాల అభివృద్ధికి విలువైన సహకారం అందించిన దాతలను మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, సర్పంచి పెంబర్ల శైలజ రమేశ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. దాతలకు శాలువాలు కప్పి సత్కరించారు. వారి సేవలను అభినందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలలో మెరుగైన వసతుల కల్పనకు దాతలు అందిస్తున్న సహకారం ఆదర్శనీయమని వారు పేర్కొన్నారు.

**సమాజ సహకారంతో పాఠశాల అభివృద్ధి**

పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు దాతల సేవలను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పలువురు పేర్కొన్నారు. పాఠశాలలను అభివృద్ధి చేయడానికి గ్రామ ప్రజలు, దాతలు, తల్లిదండ్రులు కలిసి పనిచేస్తే విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పీఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదవ రెడ్డి, నాగలక్ష్మి, పరమేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు నరసింహారెడ్డి, అనురాధ శ్రీనివాస్, విజయ నారాయణరెడ్డి, గొడుగు ప్రసాద్, లావణ్య మల్లేశం, నవీన్ రెడ్డి, కొల్ల నరేందర్ రెడ్డి, జీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దాతల సహకారంతో పాఠశాలలో వసతులు మెరుగు పడుతుండటంతో విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతోంది. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో దర్గపల్లి ప్రభుత్వ పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని పలువురు ఆకాంక్షించారు.

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాస ప్రక్రియను వేగవంతం చేయాలి

-జిల్లాల వారీగా భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించిన మంత్రి

కామారెడ్డి, సెప్టెంబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)






హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం, పునర్వ్యవస్థీకరణ అంశాలపై సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి జిల్లాల వారీగా భూసేకరణ పురోగతిని సమీక్షించారు. ప్రాజెక్టుల వారీగా సేకరించాల్సిన భూమి, ఇప్పటికే పూర్తయిన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ కేసుల ప్రస్తుత స్థితిగతులపై జిల్లా కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాజెక్టుల కింద నిర్వాసిత కుటుంబాలకు చేపట్టాల్సిన పునరావాస, పునర్వ్యవస్థీకరణ చర్యలపై విస్తృతంగా చర్చించారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు, పరిహారం చెల్లింపు, నిర్వాసిత కుటుంబాలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, ఇతర పునరావాస చర్యల పురోగతిని సమీక్షించారు. భూసేకరణతో పాటు నిర్వాసిత కుటుంబాల పునరావాస ప్రక్రియను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సమావేశంలో సూచించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం, అటవీ సంబంధిత అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజు, భూసేకరణ--పునరావాస కమిషనర్ శివకుమార్ నాయుడు, ఇంజినీర్-ఇన్-చీఫ్ రమేష్‌బాబు, నీటిపారుదల శాఖ సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అటవీ అధికారి సూరజ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, సెక్షన్ ఆఫీసర్ వరప్రసాద్, శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్ రవితేజ, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదంతో ఆరోగ్య పరిరక్షణ: డాక్టర్ జె.లలిత





-పోషకాహారం, ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై అవగాహన

తానూర్:21సెప్టెంబరు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని 'ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం' అనే నినాదంతో సోమవారం తానూర్ మండలంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా తానూర్ అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), కొలూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో పోషకాహారం, ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. తానూర్ పీహెచ్‌సీలో ఆశా కార్యకర్తలకు పోషకాహారం, ఔషధ మొక్కల ఉపయోగాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. సమతుల ఆహారం తీసుకోవడం, ఔషధ మొక్కలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. కొల్లూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు పోషకాహారం, ఔషధ మొక్కల ప్రాముఖ్యతను డాక్టర్ జె.లలిత అవగాహన కల్పించారు. యోగ శిక్షకుడు పోతన్న విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే పలు యోగాసనాలను ప్రదర్శించి, వాటి ప్రయోజనాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, ఆస్పత్రి సిబ్బంది, అంగన్వాడి టీచర్ వందన,కోలూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లన్న ,తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యం

-కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్

-నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ఆడే గజేందర్ నిరంతరం అండగా నిలుస్తున్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)



బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడిగా ఆయన నిరంతర పర్యటనలతో మారుమూల గ్రామాల పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు,ఆయనకు గోడు చెప్పుకోవడం,దానికి అనుగుణంగా మారుమూల గ్రామాల అభివృద్ధికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసి, నివేదికలను ప్రభుత్వానికి అందిస్తూ నిధుల సాధనకు కృషి చేస్తున్నారు.ముఖ్యంగా దశాబ్ద కాలంగా పరిష్కారానికి నోచుకోని ముల్తానీ సోదరుల సమస్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రభుత్వంతో కమిటీ వేయించి వారికి అన్నలా అండగా నిలిచారు.గ్రామాల్లో రోడ్లు, నాళాలు, ఆలయాల అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ,ప్రజల ఇబ్బందులను దూరం చేస్తున్నారు. నిరంతరం ప్రజాసేవలోనే ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి భావి తరాల నాయకుడు ఆడే గజేందర్ అహర్నిశలు శ్రమిస్తున్నార్ణు

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చిన ఫారం

-6, 7, 8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి..

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక )సెప్టెంబర్, 21

జయశంకర్ భూపాలపల్లి సోమవారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియను జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు, పేర్ల తొలగింపు, వివరాల సవరణకు సంబంధించి ఎన్నికల అధికారి లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులపై విచారణలను సకాలంలో పూర్తి చేసి, జారీ చేసిన నోటీసులన్నీ సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఐడిఓసి కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సెక్షన్ పర్యవేక్షకులు విజయలక్ష్మి, డిటి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రులలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న గుడాల రాజేష్ పద్మ గౌడ్ దంపతులు



జగిత్యాల, సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని (గోవిందపల్లి) వెంకటాద్రి నగర్ లో శ్రీ శివాంజనేయ భక్త మండలి ఆధ్వర్యంలో ఆదివారం రోజున అన్నదానం సోమవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుడాల రాజేష్ పద్మ దంపతులు అన్నదానం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. వినాయక చవితి నవరాత్రుల్లో రోజుల వారీగా ప్రతిష్ట 108 దీపాలంకరణ గణపతి హోమం కుంకుమ పూజ సరస్వతి పూజ తదితర పూజలు నిర్వహించారు. ఈ నవరాత్రులలో గుడాల రాజేష్ పద్మ దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వినాయకుని ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో సూర సత్యనారాయణ అరికే రవికుమార్ పన్నాటి భాస్కర్ ఆకుల యాదగిరి కట్ట సాయికుమార్ పెంచాల మాధవరావు విద్యమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజాన్



## సిరిసిల్లలో కబ్జాల ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలి కేటీఆర్ సవాల్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన మరియు అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు 8,000 ఎకరాలు కబ్జా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ఆరోపణలు చేశారని, ఆ 8,000 ఎకరాల సర్వే నంబర్లు మరియు పూర్తి వివరాలతో వెంటనే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిరిసిల్లకు వచ్చి "3 సార్లు రైతు బంధు ఎగ్గొట్టిన వెధవను నేనే అని రేవంత్ రెడ్డి చెప్తారా?" అని కేటీఆర్ నిలదీశారు. గతంలో కేసీఆర్ హయాంలో నేతన్నలకు నిరంతరం లభించిన బతుకమ్మ చీరల ఆర్డర్లను నిలిపివేసి కార్మికుల పొట్ట కొట్టారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో సిరిసిల్లను ప్రత్యేక జిల్లాగా మార్చి, మెడికల్, అగ్రికల్చర్, జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేసి విద్యా హబ్‌గా తీర్చిదిద్దామని కేటీఆర్ గుర్తుచేశారు. సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిని చూసి, కొడంగల్‌లో కూడా అలాంటి అభివృద్ధి పనులు చేపట్టడానికి రేవంత్ రెడ్డి అధ్యయనం చేయడానికి వస్తున్నారేమోనని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి సిరిసిల్లకు వచ్చి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని, తమ ప్రభుత్వం చేసిన పాపాలను ప్రక్షాళన చేసుకోవాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ఓదెల ఆదర్శ పాఠశాలలో అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

తెలంగాణ పత్రిక/ ఓదెల సెప్టెంబర్ 21

ఓదెల మండలం లో ఆదర్శ పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో .విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని అధికారులతో. కలిసి ప్రారంభించి విద్యార్థులతో. కలిసి అల్పాహారం. చేసిన అనంతరం.ప్రభుత్వ జూనియర్. కాలేజీ ని పరిశీలించిన. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు .ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ అల్పాహారం వర్తిస్తుందని గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి వనజ నాయక్ ఎంపీడీవో అనిల్ రెడ్డి మండల



విద్యాధికారి వై రమేష్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శిరీష స్థానిక సర్పంచ్ సతీష్ కనికి రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి . మాజీ సర్పంచ్



ఆకుల మహేందర్ నాయకులు గోపు నారాయణరెడ్డి గుండేటి ఐలయ్య యాదవ్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలే ఆర్థిక భరోసా

-ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక )

చిన్న శంకరంపేట మండలంలో రాదే శ్యామ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో స్మార్ట్ రేషన్ కార్డులతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రజల సమస్యలను పరిష్కరించడం, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత. చిన్న శంకరంపేట మండల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను" అని తెలిపారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కు శుభాకాంక్షలు తెలిపారు స్మార్ట్ రేషన్ కార్డులు పొందిన కుటుంబాలకు కూడా ప్రభుత్వం అందించే సంక్షేమ ప్రయోజనాలు సక్రమంగా అందేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పథకాల



అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ, అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శంకరంపేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజిరెడ్డి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేసిన సేవలను అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేకనే బి ఆర్ఎస్ నాయకులు నక్కజిత్తుల వేషాలు వేస్తున్నారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాలతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు..శంకరంపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ హలవత్ మోహన్ నాయక్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజిరెడ్డి పట్టణ సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్. మేడి గణేష్. దరిపల్లి రాజశేఖర్. ఉదయ్. శ్రీమాన్ రెడ్డి. వివిధ గ్రామాల సర్పంచులు నాయిని ప్రవీణ్ కుమార్ మన్నె బాలస్వామి. పుల్లారావు. కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక నాటి కమ్యూనిస్ట్ కంచుకోట.. నేడు గులాబీ కోట..

# సిరిసిల్లలో సీఎం రేవంత్ సభతో వేడెక్కిన రాజకీయం








తెలంగాణ పత్రిక హైదరాబాద్

రాష్ట్రంలో మరే నియోజకవర్గానికి లేనంత రాజకీయ తీవ్రతను, ప్రాధాన్యతను సంతరించుకున్న సిరిసిల్ల గడ్డపై ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన అధికారికంగా ఖరారైంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మొదటిసారిగా నేరుగా సిరిసిల్ల గడ్డపై అడుగుపెడుతుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల శాసనసభ వేదికగా "ఈ నెల చివరికి సిరిసిల్ల వస్తా.. సిరిసిల్ల గడ్డపై మూడు రంగుల జెండా పాతుతా" అంటూ తీవ్ర ఆవేశంతో సీఎం చేసిన సవాల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాన్ని ఒక్కసారిగా వేడెక్కించింది. సభ తేదీ ఖరారు కావడంతో అధికార యంత్రాంగం మరియు కాంగ్రెస్ శ్రేణులు సిరిసిల్లలో అత్యంత భారీ బహిరంగ సభ నిర్వహణకు శ్రీకారం చుట్టాయి.

8000 ఎకరాల అక్రమాలపై సీఎం అస్త్రాలు సభలో ఏం తేల్చబోతున్నారు?

శాసనసభలో 22రూా నిషేధిత భూముల వ్యవహారంపై మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిరిసిల్ల ప్రాంతంలో దాదాపు 8,000 ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ మరియు దళిత భూములను బిఆర్ఎస్ నాయకులు అక్రమంగా బదిలీ చేసుకున్నారంటూ తీవ్రస్థాయిలో సంచలన ఆరోపణలు చేశారు. దర్జాగా సాగిన ఈ భూదందాపై తొలిసారిగా సిరిసిల్ల వస్తున్న సీఎం బహిరంగ సభ వేదికగానే సమగ్ర ఆధారాలు బయటపెడతారా? చట్టపరమైన విచారణ లేదా రికవరీ చర్యలకు ఆదేశిస్తారా? అనే అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### పద్మశాలీల సంక్షేమం -- నేతన్నల భరోసాకై వ్యూహం

సిరిసిల్ల ఆర్థిక రంగానికి వెన్నుముకగా నిలిచే పద్మశాలీలు, చేనేత మరియు పవర్ లూమ్ కార్మికుల బతుకుల్లో ఉపాధి లేమి సవాళ్లు ప్రతిధ్వనిస్తున్నాయి. ఈ తరుణంలో, నేత కార్మికుల బకాయిల విడుదల, కొత్త ఆర్డర్ల కేటాయింపు, నూతన సబ్సిడీ ప్యాకేజీలను సీఎం ఈ వేదికగా ప్రకటిస్తారని కాంగ్రెస్ వర్గాలు విశ్వసిస్తున్నాయి. నేతన్నలకు ఆత్మగౌరవాన్ని, ఆర్థిక భద్రతను ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చాటడం సభ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి.

కమ్యూనిస్టుల కంచుకోట సిరిసిల్ల చారిత్రక విజయాలు (1952 -- 2023)

సిరిసిల్ల సుదీర్ఘకాలం పాటు కమ్యూనిస్టుల (సీపీఐ) కంచుకోటగా అలరింది. ఇక్కడ సీపీఐ పార్టీ ఏకంగా 6 సార్లు విజయం సాధించి తమ ప్రాతిపదికను చాటుకుంది. కాంగ్రెస్ పార్టీ 4 సార్లు విజయం సాధించగా, గత 15 ఏళ్లుగా కేటీఆర్ వరుస విజయాలతో ఇది బీఆర్ఎస్ కోటగా మారింది. గతంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌లకు పట్టున్న ఈ స్థానంలో తిరిగి పాత వైభవాన్ని తెచ్చి, ప్రస్తుత బీఆర్ఎస్ కోటలో మువ్వన్నెల జెండా బలంగా నాటాలనే వ్యూహంతో ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి ముందుకు సాగుతున్నారు.

### గ్రామపంచాయతీ నుండి

నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి సిరిసిల్ల నియోజకవర్గంలోఏ పార్టీ నాయకులు గెలిచారు పూర్తి వివరాలు తెలుసుకోండి సంవత్సరం గెలిచిన అభ్యర్థి పేరు పార్టీ పేరు ఇవే

1952 జె. ఆనందరావు కమ్యూనిస్ట్ పార్టీ (CPI)
1957 అమృతరామ్ ఆరుట్ల ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (INC)
1962 । జువ్వాడి నరసింగరావు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (INC)
1967 చెన్నమనేని రాజేశ్వర్ రావు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (CPI)
1972 జువ్వాడి నరసింగరావు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (INC)
1978 చెన్నమనేని రాజేశ్వర్ రావు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (CPI)
1983 వాచిడి మోహన్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థి (IND)
1985 చెన్నమనేని రాజేశ్వర్ రావు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (CPI)
1989 ఎన్.వి. కృష్ణయ్య స్వతంత్ర అభ్యర్థి (IND)
1994 చెన్నమనేని రాజేశ్వర్ రావు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (CPI)
1999 రేగులపాటి పాపారావు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (INC)
2004 చెన్నమనేని రాజేశ్వర్ రావు తెలుగుదేశం పార్టీ (TDP)
2009 కల్వకుంట్ల తారక రామారావు (KTR) తెలంగాణ రాష్ట్ర సమితి (TRS)
2010 (ఉప ఎన్నిక) కల్వకుంట్ల తారక రామారావు (KTR) తెలంగాణ రాష్ట్ర సమితి (TRS)
2014 కల్వకుంట్ల తారక రామారావు (KTR) తెలంగాణ రాష్ట్ర సమితి (TRS)
2018 కల్వకుంట్ల తారక రామారావు (KTR) తెలంగాణ రాష్ట్ర సమితి (TRS)
2023 కల్వకుంట్ల తారక రామారావు (KTR) భారత్ రాష్ట్ర సమితి (BRS)।

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# రూ.6 లక్షల 40 వేల రూపాయల విలువ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే పాయం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21

అశ్వాపురం మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.6 లక్షల 40 వేల రూపాయల విలువైన చెక్కులను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా



ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, సర్పంచులు మచ్చ నరసింహారావు, కుంజ జాను, ఉసా అనిల్, వేములపల్లి రమేష్, కాకా రాములు, తూము వీర రాఘవులు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ కంటెం నవీన్, తదితరులు పాల్గొన్నారు

# సర్టిఫికెట్లు నిల్ నకిలీ డాక్టర్ల ఆదాయం ఫుల్









**-రోగ నిర్ధారణ చేయకుండానే ఇంజక్షన్లు, సెలైన్లు రోగికి పెడుతున్నా వైనం**

**-మందులు, వైద్య సేవల పేరుతో అధిక వసూళ్ల ఆరోపణలు**

**-మెడికల్ షాప్ ఓనర్ నకిలీ డాక్టర్ తో ప్రజల ప్రాణాలతో చెలగాటం**

మేడ్చల్, తెలంగాణ పత్రిక 21:

మేడ్చల్ వెంచర్‌లోని శ్రీ ఉమామహేశ్వర ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహణపై స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. ప్రథమ చికిత్స అందించి, అవసరమైతే పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయాల్సిన కేంద్రంలో అర్హతలపై అనుమానాలున్న వ్యక్తులు వైద్య సేవలు అందిస్తున్నారని వారు చెబుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. ఉమామహేశ్వర మెడికల్ షాప్ పక్కనున్న మరో షాపులో రోగులకు చికిత్స అందిస్తున్నారు. రోగి సమస్యను పూర్తిగా పరిశీలించకుండానే పెయిన్‌కిల్లర్లు, ఇంజక్షన్లు, సెలైన్లు ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మందుల ఖర్చుతో పాటు వైద్య ఫీజును వేర్వేరుగా వసూలు చేస్తున్నారని కూడా స్థానికులు చెబుతున్నారు. ఇటీవల రాత్రి బైక్‌పై నుంచి పడిన ఓ వ్యక్తి శరీరంపై స్వల్ప వాపుతో కేంద్రానికి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. గాయాన్ని పూర్తిగా పరిశీలించకుండానే ఇంజక్షన్లు, సెలైన్ ఇచ్చి, బ్యాక్ బెల్ట్ పెట్టారని ఆరోపించారు. సమస్యను నిర్ధారించకుండా చికిత్స చేయడం వల్ల అనుకోని ఇబ్బందులు తలెత్తితే బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నిస్తున్నారు.

**ఆరోగ్య శాఖ తనిఖీలు చేయాలి**

కేంద్రంలో అర్హత కలిగిన సిబ్బంది సేవలు అందిస్తున్నారా? అనుమతులు, రిజిస్ట్రేషన్లు, వైద్య అర్హతలు, మందుల విక్రయ నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలపై ఆరోగ్య శాఖ అధికారులు సమగ్రంగా తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. అనవసరంగా ఇంజక్షన్లు, సెలైన్లు ఇచ్చి అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత వ్యక్తులు, సంస్థలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.







# కబడ్డీలో సత్తా చాటిన ఎస్‌జీఎఫ్ అండర్--19 క్రీడాకారులు

తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్21

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాలుర కబడ్డీ టోర్నమెంట్--కమ్--సెలక్షన్స్ విజయవంతం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ఎస్‌జీఎఫ్ అండర్--19 జూనియర్ కళాశాలల బాలుర కబడ్డీ టోర్నమెంట్--కమ్--సెలక్షన్స్ ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని వివిధ జూనియర్ కళాశాలలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ అండర్--19 జూనియర్ కళాశాలల సెక్రటరీ శ్రీ ఎల్. బన్సీలాల్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. ముఖ్యంగా కబడ్డీ క్రీడ శారీరక దారుఢ్యంతో పాటు సమయస్ఫూర్తి, ధైర్యం, పట్టుదల, జట్టు సమన్వయాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతనిస్తూ, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సెలక్షన్స్‌లో క్రీడాకారుల ప్రతిభ, ఆటతీరు, ప్రదర్శన ఆధారంగా రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్--19 జట్టుకు క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**క్రీడాకారులకు ఎర్రం శెట్టి మునీందర్ ప్రోత్సాహం**

కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన శాన్వి జూనియర్ కళాశాల చైర్మన్ శ్రీ ఎర్రం శెట్టి మునీందర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగగలరని పేర్కొన్నారు. కబడ్డీ క్రీడ కేవలం శారీరక దారుఢ్యానికే కాకుండా ధైర్యం, సమయస్ఫూర్తి, ఏకాగ్రత, పట్టుదల, జట్టు సమన్వయాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. క్రీడాకారులు గెలుపుతో ఉత్సాహపడకుండా, ఓటమితో నిరుత్సాహపడకుండా ప్రతి పోటీ నుంచి అనుభవాన్ని పొందుతూ ముందుకు సాగాలని శ్రీ ఎర్రం శెట్టి మునీందర్ సూచించారు. క్రమశిక్షణతో నిరంతర సాధన చేస్తే క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించారు. అనంతరం టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన విజేత జట్లకు శ్రీ ఎర్రం శెట్టి మునీందర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం నిర్వహించారు. క్రీడాకారులను అభినందిస్తూ బహుమతులు అందజేయడంతో వారిలో మరింత ఉత్సాహం, ఆత్మవిశ్వాసం నెలకొంది.

**టోర్నమెంట్ విజేతలు**

**ప్రథమ బహుమతి:**

టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ అండ్ జెసి మంథని -- పెద్దపల్లి జిల్లా

**ద్వితీయ బహుమతి:**

టీ జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ అండ్ జె సి గొల్లపల్లి -







- జగిత్యాల జిల్లా ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఁ ఫిజికల్ డైరెక్టర్ బాసబోయిన వేణుగోపాల్, కట్ట సంతోష్, కరీంనగర్ జిల్లా కబడ్డీ సెక్రటరీ మల్లేశం గౌడ్ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడల ప్రాధాన్యతను వివరించి, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు ప్రసాద్, అశోక్, రమేష్, జగదీశ్వర్, చందు, రాజశేఖర్, విష్ణువర్ధన్, దానియల్, శ్రీనివాస్, బానోత్ రాజు, కిషోర్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహం, విజేతలకు బహుమతుల ప్రదానం, క్రీడా ప్రముఖుల సందేశాలతో టోర్నమెంట్--కమ్--సెలక్షన్స్ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

## కామారెడ్డి పట్టణంలో అధ్వాన రోడ్లతో అవస్థ లు



కామారెడ్డి, సెప్టెంబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలోని హనీ బేకర్స్ మూలమలుపు మృత్యు మలుపుగా మారింది. రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలు, అడ్డంగా ఉన్న బారికేడ్లతో ఆ మలుపు వాహనదారులకు నరకం చూపుతోంది. బేకరీకి సరిగ్గా ముందే రోడ్డు తేలిపోయి గుంతలు పడ్డాయి. చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం పోలీసులు యూటర్న్ మూసేస్తూ వేసిన బారికేడ్లు దానికి తోడయ్యాయి. దీంతో గుంతలకు, బారికేడ్లకు మధ్య ఒక కారు మాత్రమే వెళ్లేంత ఇరుకు స్థలం మిగిలింది. మూలమలుపు కావడంతో ఎదురుగా వచ్చే వాహనం కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యపై గతంలో అక్షరటుడేలో కథనం రాగానే అధికారులు మట్టి, కంకరతో పూడ్చి తాత్కాలికంగా బీటీ రోడ్డు వేసి చేతులు దులుపుకున్నారు. ఇటీవల కురుసిన వర్షాలకు ఆ ప్యాచ్ వర్క్ కొట్టుకుపోయి పరిస్థితి మొదటికి వచ్చింది. రోడ్డుపైకి వచ్చిన కంకర రాళ్లతో వాహనాలు స్కిడ్ అవుతున్నాయి. వారం క్రితం ఉదయం 8 గంటలకు తన కుమార్తెను కళాశాలకు తీసుకెళ్తున్న ఓ తండ్రి ఇదే మూల మలుపు వద్ద కంకర రాయి తగిలి స్కిడ్ అయి బైకుపై నుంచి పడిపోయారు వెనుక వాహనాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రెండు రోజుల్లో వినాయక నిమజ్జన శోభాయాత్రలు ఇదే దారి నుంచి వెళ్లనున్న నేపథ్యంలో భారీ వాహనాలు, ట్రాక్టర్లు ఈ గుంతల్లో ఇరుక్కుంటే ప్రమాదం తప్పదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రాణాలు పోయిన తర్వాత మేల్కొనే అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నార్ణు

## వింధ్యావ్యాలీ విద్యార్థికి జిల్లాస్థాయి ఎసీఎఫ్ క్రీడల్లో బంగారు పతకం

తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 21




జిల్లా కేంద్రంలోని మెహర్నగర్ వింధ్యావ్యాలీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇటీవల జరిగిన జిల్లాస్థాయి ఎసీఎఫ్ క్రీడల్లో కబడ్డీ విభాగ ంలో పాల్గొని బంగారు పతకం సాధించాడు. అండర్-14 కబడ్డీ విభాగంలో పాల్గొన్న సాయి త్రి నిష్ కరీంనగర్ అర్బన్ స్థాయి పోటీల్లో విశేష ప్రతిభచాటి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అలాగే జిల్లాస్థాయి పోటీల్లో కరీంనగర్ ఆర్బన్ జోన్ నుంచి ప్రాతినిధ్యం వహించిన అతడు ఫైనల్స్లో విజయం సాధించి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా సాయి. త్రినిష్ను వింధ్యావ్యాలీ ఉన్నత పాఠశాల చైర్పర్సన్ రామవరం లక్ష్మీప్రకాష్ రావు, మేనేజింగ్ డైరెక్టర్ రామవరం ఫృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## దోమకొండగడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ




కామారెడ్డి, సెప్టెంబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని వార్డులలో గల నిరుపేద కుటుంబాల వారికి దోమకొండ గ్రామ అభివృద్ధి గడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో రగ్గులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా సోమవారం పలుగడ్డ ప్రాంతంలో నిరుపేదలకు స్థానిక సర్పంచ్ ఐరన్ నరసయ్య ఉప సర్పంచ్ బొమ్మరి శ్రీనివాస్ వార్డ్ సభ్యులు సతీష్, నాగార పెల్లయ్య కట్కేఫ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## సారు డంపింగ్ యార్డ్ తొలగించండి

**-గొల్లగూడెం పంట పొలాల వద్ద డంపింగ్ యార్డ్ తో రైతులకు నరకయాతన**
**-ఎంపీఓకు వినతి**




వినతి పత్రము Dt: 21-09-2026

శ్రీయుత గౌరవనీయులైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారికి శ్రీయుత

అయ్యా,

విషయం:- డంపింగ్ యార్డ్ తొలగింపు గురించి ——

**టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21:**
టేక్మాల్ మండలం గొల్లగూడెం గ్రామ పంట పొలాల వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే దానిని తొలగించాలని కోరుతూ సోమవారం ప్రజాపాలన కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ఎంపీ ఓ కు గ్రామ రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ, పొలాలకు వెళ్లే దారిలోనే డంపింగ్ యార్డ్ ఉండటంతో అక్కడి నుండి వచ్చే భరించలేని దుర్వాసనతో పొలం పనులకు వెళ్లలేకపోతున్నామని తెలిపారు. అక్కడ పేరుకుపోయిన చెత్తను కాల్చివేయడంతో వచ్చే దట్టమైన పొగను పీల్చి రైతులు, కూలీలు అనారోగ్యానికి గురవుతున్నారని వాపోయారు.వర్షం వస్తే చాలు డంపింగ్ యార్డ్ నుండి వెలువడే మురుగు నీరు నేరుగా పక్కనే ఉన్న పంట పొలాల్లోకి ప్రవహించి పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని, ఆ దుర్వాసనకు కూలీలు కూడా పొలం పనులకు రావడానికి నిరాకరిస్తున్నారని తెలిపారు. దీంతో వ్యవసాయ పనులు స్తంభించిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.కావున తక్షణమే స్పందించి పంట పొలాలకు, రైతుల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్న ఈ డంపింగ్ యార్డ్ ను తొలగించి మమ్మల్ని కాపాడాలని కోరారు.

## విద్యుత్ అంతరాయం నుండి విముక్తి చేయండి.. ముచ్చర్ల గ్రామస్తులు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో ఏబి పాత కేబుల్‌తో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ కొత్త కేబుల్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు ముచ్చర్ల గ్రామంలో పాత బడిన ఏబి కేబుల్ కారణంగా విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. కేబుల్ పాడైపోవడంతో విద్యుత్ హెచ్చుతగ్గులు, సరఫరా నిలిచిపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటూ తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని రాత్రి వేళల్లో విద్యుత్ అంతరాయాలతో గ్రామ ప్రజలు పడుతున్నా రని పేర్కొన్నారు తక్షణమే సమస్య పరిష్కారం కోసం విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకుని పాత ఏబి కేబుల్‌ను తొలగించి కొత్త కేబుల్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా సజావుగా సాగిల చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఎస్ జి ఎఫ్ ఐ క్రీడా పోటీల్లో కొలనురు విద్యార్థుల ప్రతిభ

**తెలంగాణ పత్రిక /ఓదెల (సెప్టెంబర్ 21)**



ఓదెల మండలంలోని కొలనూరు పాఠశాల విద్యార్థులు ఎస్ జి ఎఫ్ ఐ క్రీడా పోటీలో విజయం సాధించారు సుల్తానాబాద్ లో నిర్వహించిన డివిజనల్ స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీల్లో కొలనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడా భాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి పథకాలు సాధించడంతోపాటు పెద్ద సంఖ్యలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ విద్యార్థులను ఎంఈఓ వై రమేష్ అదేవిధంగా వివిధ కొలనూరు గ్రామస్థాయి నాయకులు తల్లిదండ్రు అభినందించారు

# స్త్రీనిధి రుణ సహాయంతో ఎలక్ట్రిక్ ఆటోల పంపిణీ

**-మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**
**-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి, సెప్టెంబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాధి మెరుగుదల, స్వయం ఉపాధి కల్పనలో భాగంగా స్త్రీనిధి ద్వారా రుణ సహాయం అందించి కొనుగోలు చేసిన మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోలను బాన్సువాడ మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సోమవారం పంపిణీ చేశారు. స్త్రీనిధి ద్వారా ఒక్కో లబ్ధిదారునికి రూ.3 లక్షల చొప్పున ఇద్దరు లబ్ధిదారులకు మొత్తం రూ.6 లక్షల రుణ సహాయం అందించినట్లు అధికారులు తెలిపారు. లబ్ధిదారుల వివరాలు సాయి నందిని గ్రూప్ మాసన్‌పల్లి రజిత, భర్త శ్రీకాంత్ గౌడ్ దేశాయిపేట సోమలింగేశ్వర గ్రూప్ బేపారి శోభ, భర్త మనోహర్ గాంధీ దేశాయిపేట ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ అవసరాలకు అనుగుణంగా స్త్రీనిధి ద్వారా అందించే రుణ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం వివిధ రకాల రుణ సహాయ కార్యక్రమాలను అమలు చేస్తోంది. స్త్రీనిధి ద్వారా పొందిన రుణాలతో ఆదాయాన్ని సమకూర్చే ఉపాధి మార్గాలను ఎంచుకొని, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలి అని కలెక్టర్ తెలిపారు. ఎలక్ట్రిక్ ఆటోల ద్వారా లబ్ధిదారులు నిరంతర ఆదాయం పొందేలా కృషి చేయాలి. స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలి. అని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న రుణ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మరింత మంది మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి కార్యకలాపాల వైపు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, అదనపు డీఆర్‌డీఓ విజయలక్ష్మి, డిఆర్‌ఓ పాండు, స్త్రీనిధి ఆర్‌ఎంకిరణ్, స్త్రీనిధి మేనేజర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ (సీసీ), సంబంధిత అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పాఠశాలల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తాం

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకట్**

**కామారెడ్డి, సెప్టెంబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా పాఠశాల విద్యార్థుల కంటి పరీక్షల కార్యక్రమానికి ఆప్తాల్మిక్ అసిస్టెంట్లు / ఆప్టోమెట్రిస్టుల తాత్కాలిక నియామకం జరుపుతున్నట్లు జిల్లా ఆరోగ్య వైద్యాధికారి తెలిపారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 373 పాఠశాలల్లో 51,693 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా జాతీయ అంధత్వం దృష్టిలోప నివారణ కార్యక్రమం లో భాగంగా 2026--27 విద్యా సంవత్సరానికి పాఠశాల విద్యార్థుల కంటి పరీక్షల కార్యక్రమం అమలు చేయనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 373 పాఠశాలల్లో 51,693 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టిలోపాలను గుర్తించి అవసరమైన తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేసేందుకు ఇద్దరు (02) అర్హత కలిగిన ఆప్తాల్మిక్ అసిస్టెంట్లు / ఆప్టోమెట్రిస్టులను దినసరి వేతన ప్రాతిపదికన తాత్కాలికంగా నియమించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి తెలిపారు. నియామకానికి సంబంధించిన వివరాలు

**విద్యార్హత:**
డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ, గ్రాడ్యుయేట్ ఇన్ ఆప్టోమెట్రీ (బ్యాచిలర్స్ డిగ్రీ) లేదా డిప్లొమా ఇన్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ అర్హత కలిగి ఉండాలి. సంబంధిత విధుల్లో గతంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

**దినసరి వేతనం:**
రోజుకు రూ.1,000/- చొప్పున చెల్లించబడుతుంది.

**పని కాలపరిమితి:**
కేటాయించిన పాఠశాలల్లో కంటి పరీక్షల స్క్రీనింగ్ పూర్తయ్యే వరకు, గరిష్టంగా 50 పని దినాలు లేదా 31-12-2026 వరకు, ఏది ముందైతే అది వర్తిస్తుంది.

**రోజువారీ పని ప్రమాణం:**
ప్రతి రోజు కనీసం 300 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు, కనీసం 30 మంది విద్యార్థులకు సైట్ రీడింగ్ / రిఫ్రాక్షన్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది.

**నియామకం స్వభావం:**
ఈ నియామకం పూర్తిగా దినసరి వేతన ప్రాతిపదికన తాత్కాలిక నియామకం మాత్రమే. ఈ నియామకం ద్వారా ప్రభుత్వ సర్వీసులో క్రమబద్ధీకరణకు లేదా భవిష్యత్తులో కొనసాగింపునకు ఎలాంటి హక్కు ఉండదు. ఈ నియామకానికి ప్రత్యేకంగా రాతపూర్వక నియామక ఉత్తర్వులు జారీ చేయబడవు. మౌఖిక ఆదేశాల మేరకు కేటాయించిన ప్రదేశాల్లో, అప్పగించిన పని దినాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 30-09-2026 ఆసక్తి కలిగిన మరియు అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హత, అనుభవం ఇతర సంబంధిత ధ్రువపత్రాలతో 30-09-2026 లోపు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి , కామారెడ్డి కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి తెలిపారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**

**కామారెడ్డి ,సెప్టెంబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**







ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియను జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటరు నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణకు సంబంధించి ఎన్నికల అధికారుల లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులపై అవసరమైన విచారణలను సకాలంలో పూర్తి చేయాలని, జారీ చేసిన నోటీసులు సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. కామారెడ్డి ఐడిఓసి కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, ఆర్డీవోలు, తహసీల్దార్ హిమబిందు, ఎలక్షన్ సెక్షన్ అధికారి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదు లపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం చెయ్యాలి

**-ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి**
**-ఫిర్యాదుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాలి**
**-జాప్యం లేకుండా సమస్యలు పరిష్కరించాలి**
**-ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్**

**మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 21 సెప్టెంబర్**



ప్రజావాణిలో అందే ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని, విచారణలోని పురోగతిని ఫిర్యాదుదారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

## నిర్మల్ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**-బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**



నిర్మల్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,కౌన్సిలర్ లు మండల నాయకులు,సర్పంచులు,బీజేపీ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి వద్ద కుంకుమార్చన అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన మహిళలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21





సకల విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే గణనాథుని నవరాత్రి ఉత్సవాలు గంభీరావుపేట మండల కేంద్రంలోని ఓల్డ్ శ్రీరామ కాలేజీ రోడ్డు బీసీ కాలనీ మహిళలు భక్తిశ్రద్ధల కుంకుమార్చన పాలాభిషేకం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కాలనీలోని మహిళలు మొదటి సారిగా గణనాథుని నిలిపి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిత్యం భక్తితో పూజలు చేస్తున్నారు అన్న ప్రసాద కార్యక్రమానికి కాలనీ ప్రజలు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు 'గణపతి బప్పా మోరియా' నామస్మరణతో బిసి కాలనీ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది నిర్వాహకులు మాట్లాడుతూ గణనాథుడి దివ్య ఆశీస్సులతో బిసి కాలనీ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక పూజలకే పరిమితం కాకుండా ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అన్నదానం వంటి సేవా కార్యక్రమాల ద్వారా భక్తిలోని మానవతా విలువలు వెల్లివిరుస్తున్నాయని తెలిపారు ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో చిన్నారులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు

# చేనేత ఉత్పత్తుల విక్రయాల కోసం హైకోను ఏర్పాటు చేసిన ఘనత లక్ష్మణ్ బాబుజి ది

తెలంగాణ పత్రిక /ఓదెల (సెప్టెంబర్ 21)



ఓదెల మండల కేంద్రంలో సోమవారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఓదెల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాబు ఒక ఆదర్శవంతమైన వ్యక్తి 1952లో బాపూజీ రూపొందించిన సహకార సంఘాలు దేశంలోనే ప్రప్రపదం కావడంతో విశేష చేనేత ఉత్పత్తుల క్రయవిక్రయాల కోసం 1952లో హై కోను ఏర్పాటు చేశారని అదేవిధంగా ఇతర వృత్తుల వారికి కూడా సహకార రంగంలోకి తెచ్చేందుకు అనేక కృషి చేశారని తెలుగు నేలపై సైకిల్ యాత్ర పాదయాత్రలు కు శ్రీకారం చుట్టాడని 1961లో మూసీ నది వరదలు వచ్చినప్పుడు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నల్లగొండ జిల్లా మూసి పరివాహక ప్రాంతంలో 220 మైళ్ళు పాదయాత్ర చేసి పునరావాస కేంద్రాలను స్వయంగా పర్యవేక్షించిన ఘనత కొండ లక్ష్మణ్ బాబు తిధి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం ముఖ్యఅతిథిగా రూపు నారాయణపేట మాజీ సర్పంచ్ అంకం రమేష్ మరియు ఓదెల పద్మశాలి సంగం గౌరవ అధ్యక్షులు మెరుగు భీష్మ చారి మాజీ అధ్యక్షులు క్యాతం వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు క్యాతం శ్రీనివాస్ రాజేంద్రప్రసాద్ సదానందం సత్యనారాయణ తాటికొండ సత్యం వంగరి రమేష్ తుమ్మ మధు సింగని నరసింహులు గుండేటి కుమార్ బూర రామచంద్రం ఆడెపు రవి కొక్కుల సదానందం అరూకాల సదానందం బన్నీ మరియు కుల బాంధవులు అందరు కలిసి ఘనంగా బాపూజీకి ఘన నివాళి అర్పించినారు

# త్వరలోనే ఐటీ టవర్ ప్రారంభం

-జిల్లా యువతకు భారీగా ఉపాధి అవకాశాలు

-2,000 మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు

-ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న 3 ప్రముఖ ఐటీ కంపెనీలు

-నూతన ఐటీ టవర్‌ను పరిశీలించిన డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)



ఆదిలాబాద్ జిల్లా కేంద్ర సమీపంలోని బట్టి సావర్గాం గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన ఐటీ టవర్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని, త్వరలోనే దీనిని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా వైభవంగా ప్రారంభించనున్నట్లు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు (డిసిసి) డాక్టర్ నరేష్ జాదవ్ వెల్లడించారు. శనివారం రోజున జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి ఆయన బట్టి సావర్గాం వద్ద ఉన్న ఐటీ టవర్‌ను క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు. భవన నిర్మాణం, అంతర్గత సదుపాయాలు, మౌలిక వసతుల కల్పనపై అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా యువతకు స్థానికంగానే ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ ఐటీ టవర్‌ను సకల సౌకర్యాలతో నిర్మించడం జరిగింది.జి4 అంతస్తులలో రూపుదిద్దుకున్న ఈ భవనంలో 2,000 మంది ఐటీ నిపుణులు, యువత పనిచేసుకునేలా విశాలమైన వసతులు కల్పించాము ఈ ప్రాంతంలో ఐటీ విస్తరణకు కంపెనీలు సానుకూలంగా ఉన్నాయి. ఇప్పటికే మూడు ప్రముఖ కంపెనీలు ఇక్కడ తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు, స్థలం కేటాయింపు కోసం దరఖాస్తు చేసుకున్నాయి. మరిన్ని కంపెనీలు ఆదిలాబాద్ వైపు చూస్తున్నాయి. గతంలో ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రో నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు మన ఆదిలాబాద్‌లోనే అవకాశాలు అందుబాటులోకి రావడం శుభపరిణామం" అని హర్షం వ్యక్తం చేశారు. అతిత్వరలోనే రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమయం తీసుకుని, ప్రారంభోత్సవ తేదీని ఖరారు చేస్తామని తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత,మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి టిపిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం శేఖర్ జిల్లా ఓబీసీ విభాగం అధ్యక్షులు అంబకంటి అశోక్ రాష్ట్ర గిరిజన విభాగం ఉపాధ్యక్షులు ఆనందరావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజార్ పాషా,ఆదిలాబాద్ రూరల్ మండలం అధ్యక్షుడు వెంకట్ యాదవ్ గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు తొడసం దౌలత్ రావు కాంగ్రెస్ నాయకులు రుక్మా రెడ్డి కుంట ప్రవీణ్ రెడ్డి అంకత్ రవి దేరా కృష్ణారెడ్డి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు,సెక్రటరీలు ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాలు,అనుబంధ సంఘాల బాధ్యులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 68 దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ,సెప్టెంబర్ 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి దరఖాస్తులు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజావాణికి హాజరై తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. భూ సమస్యలు, రెవెన్యూ, పింఛన్లు, ఉపాధి, సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 68 దరఖాస్తులు ప్రజావాణిలో అందాయి. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, ఫిర్యాదుదారులకు సకాలంలో పరిష్కారం అందేలా చూడాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి, సీఈఓ చందర్, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, డీఆర్ఓ పాండు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యవసర వేళ రక్తదానం.. ఆపన్నహస్తం అందించిన జక్కుల పాల్గుణ

-పాముకాటుకు గురైన వ్యక్తికి సకాలంలో రక్తం అందించి మానవత్వం చాటిన సేవాభావి



కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక):

సింగం భూపాలం గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని అకస్మాత్తుగా పాము కాటేయడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితిని పరిశీలించిన వైద్యులు అత్యవసరంగా ప్లేట్లెట్లు అవసరమని సూచించడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న జక్కుల పాల్గుణ వెంటనే స్పందించారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి చేరుకుని సకాలంలో రక్తదానం చేసి బాధితుడి చికిత్సకు తన వంతు సహకారం అందించారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమని తెలిసిన వెంటనే ముందుకొచ్చి రక్తదానం చేయడం ద్వారా జక్కుల పాల్గుణ తన సేవాభావాన్ని, మానవత్వాన్ని చాటుకున్నారు.ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచి, రక్తదానం ద్వారా చికిత్సకు సహకరించిన జక్కుల పాల్గుణను బాధితుడి కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు అభినందించారు. సమాజంలో సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో స్పందించి రక్తదానం చేయడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడారు."ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వం" అనే సందేశాన్ని తన సేవతో జక్కుల పాల్గుణ చాటిచెప్పారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి

-ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)





భైంసా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, విద్య, వైద్యం తదితర మౌలిక వసతుల సమస్యలను వివరించి, పరిష్కరించాలని కోరారు. సర్పంచులు ప్రస్తావించిన సమస్యలను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సావధానంగా విని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ పక్షపాతానికి తావులేకుండా,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రతి గ్రామంలో తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్య, వైద్యం వంటి ప్రాథమిక అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సర్పంచులకు సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు , అధికారులు ఉన్నారు.

# షావల్ యంత్రాన్ని ప్రారంభించిన జీఎం రాధాకృష్ణ

మందమర్రి మండలం (రామకృష్ణాపూర్) : తెలంగాణ పత్రిక



రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లో రూ. 58 లక్షల వ్యయంతో నూతనంగా సమకూర్చుకున్న 'షావల్' యంత్రాన్ని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ గనిని అతి త్వరలోనే పూర్తిస్థాయిలో ప్రారంభించబోతున్నామని అన్నారు. ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందస్తు సన్నాహకాల్లో భాగంగా డంప్‌యార్డ్ తో పాటు ప్రాజెక్ట్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో అవసరమైన భూమిని సమన్వయం చేసే పనుల కోసం షావల్ యంత్రాన్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల నిర్వహణలో షావల్ యంత్రాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. బొగ్గు వెలికితీసే ముందు దానిపై ఉన్న భారీ మట్టి, రాతి పొరలను తొలగించడంలో తవ్విన మట్టిని అలాగే బొగ్గును భారీ డంపర్లలోకి త్వరితగతిన లోడ్ చేయడంలో షావల్ ఎంతగానో తోడ్పడుతుందని జీఎం వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏరియా ఇంజనీర్ (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి జ, కేకే ఓసీపీ మరియు ఆర్.కె.పి. ఓసీపీ మేనేజర్ రామరాజు, డిప్యూటీ జీఎం (స్టోర్స్) రవీందర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్‌షాప్) సంపత్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (సిహెచ్‌పి) చంద్రమౌళి, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ మరియు ఆర్కేపీ ఓసీపీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## గ్రామాల శివార్లో సర్వే చేసి హద్దులు నిర్ధారించండి

**-ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న రుద్రారం సర్పంచ్ సంతోష**



**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**

చిన్నశంకరంపేట మండలం రుద్రారం-చిన్న శంకరంపేట శివారులో సర్వే చేయించి హద్దులు నిర్ధారించాలని రుద్దారు సర్పంచ్ ఆకుల సంతోష నవీన్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, గ్రామాల సరిహద్దు ప్రాంతంలో గల శివారు ముందు సుమారు 11 గజాల వెడల్పుతో గ్రామ నక్ష లో ఉన్నట్లు గ్రామస్తుల వద్ద ఉన్న రికార్డుల ద్వారా తెలుస్తుందని తెలిపారు. కొంతకాలంగా కొంతమంది వ్యక్తులు స్వార్ధ ప్రయోజనాల కోసం ఈ శివాలనందున ఆక్రమించి సాగు చేసుకుండడంతో రుద్రారం గ్రామానికి చెందిన రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు సరైన రాకపోకల మార్గం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. కావున రైతుల ప్రయోజనాల దృష్టిలో ఉంచుకొని సర్వే చేయించి హద్దులు నిర్ధారించాలని సర్పంచ్ సంతోష నవీన్ కోరారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

**సూర్యాపేట । సెప్టెంబరు 21 । తెలంగాణ పత్రిక**




జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ : గణేష్ నిమజ్జన శోభా యాత్రను ప్రశాంత వాతావ రణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించు కోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఐపీఎస్ సూచించా రు. బుధవారం జిల్లా వ్యాప్తంగా నిమజ్జనాలు పూర్తి చేసేలా ఉత్సవ కమిటీలు సహకరించాలని కోరా రు. జిల్లాలో 3,150 గణేష్ విగ్రహా లకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. నిమజ్జనాల భద్రత కోసం సుమారు 1,200 మంది పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా శోభాయాత్రను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చున్నారు. ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో భారీ క్రేన్లు, ఫ్లడ్‌లైట్లు, గజ ఈతగాళ్లు, పోలీసు పికెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శోభాయాత్ర వాహనాలు క్రమపద్ధతిలో ఒకే వరుసలో వెళ్లాలని, డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. డీజేలకు అనుమతి లేదని, సంప్రదాయ శబ్దాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలని స్పష్టం చేశారు. టపాకాయలు కాల్చడం, గొడవలకు దిగడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. ఎత్తైన విగ్రహాలను తరలించే సమయంలో విద్యుత్ తీగల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు, ఈత రాని వారు నిమజ్జన ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. నీటి వనరుల పరిరక్షణలో భాగంగా చెరువులు, నదులను కాలుష్యం చేయకుండా జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ కోరారు. బ్యాండ్ మేళం లేదా సౌండ్ సిస్టం అందుబాటులో లేదనే కారణంతో నిమజ్జనాలను వాయిదా వేయకుండా బుధవారం ఉదయం నుంచే కార్యక్రమాలను ప్రారంభించి త్వరగా పూర్తి చేసుకోవాలని ఉత్సవ కమిటీలకు విజ్ఞప్తి చేశారు.

# కాళోజీ నంది అవార్డు గ్రహీత ఇందిరా ప్రియదర్శినికి ఘన సన్మానం

**-న్యాయవాదిగా పేదలు, బడుగు బలహీన వర్గాలకు విశిష్ట సేవలు అభినందనీయం**
**-భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం, టీమ్ కమిటీ సభ్యుల ప్రశంసలు**

**చుంచుపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక):**





ప్రతిష్టాత్మక కాళోజీ నంది అవార్డును అందుకున్న ప్రముఖ న్యాయవాది శ్రీమతి పి. ఇందిరా ప్రియదర్శినిని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం, టీమ్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. సోమవారం చుంచుపల్లిలోని సంఘ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఇందిరా ప్రియదర్శిని దంపతులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కవి, సినీ గీత రచయిత, గాయకులు, సమాజ సేవకులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ.. సామాన్య దళిత కుటుంబంలో జన్మించిన ఇందిరా ప్రియదర్శిని అంకితభావం, కృషి, దీక్ష, దక్షతతో న్యాయవాద వృత్తిలో రాణిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాలకు న్యాయపరమైన సేవలు అందిస్తూ, మహిళా సాధికారతతో పాటు అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఇటీవల వరంగల్‌లోని కాళోజీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ, విశిష్ట న్యాయవాద సేవలకు గాను బెస్ట్ జూనియర్ అడ్వకేట్ పురస్కారంతో పాటు ప్రతిష్టాత్మక కాళోజీ నంది అవార్డును ఇందిరా ప్రియదర్శిని స్వీకరించడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణమని శివకుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇందిరా ప్రియదర్శిని భర్త, ప్రముఖ అంబేద్కర్‌వాది, సామాజికవాది ఉల్లోజు వెంకటరమణ, టీమ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్, రాష్ట్ర గౌరవ సలహాదారులు, రిటైర్డ్ సింగరేణి జీఎం శనగ వెంకటేశ్వర్లు, బరగడి దేవదానం, కో-కన్వీనర్లు శెట్టి కమలాకర్, బూర్గుల కరుణాకర్, కోర్ కమిటీ సభ్యులు గద్దం వెంకటేశ్వర్లు, తలారి కిషోర్‌బాబు, అంబేద్కర్ సంఘం నాయకులు దేవదాసు, రాజేశ్వరరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి.. సేవ.. ఆధ్యాత్మిక వైభవం

**-వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా అన్న ప్రసాద వితరణ**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబరు 21,(తెలంగాణ పత్రిక)**





వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్న వేళ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్‌లో భక్తి, సేవాభావం వెల్లివిరిసింది. చందానగర్ మంజీరా పైప్‌లైన్ రోడ్డులోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో శివ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. వినాయకుడి దర్శనం కోసం తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. గణనాథుడి నామస్మరణలు, భక్తుల సందడి మధ్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఎంతో వైభవంగా కొనసాగింది.

**వందలాది మంది భక్తుల పాల్గొనడం**

ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు. చిన్నారులు, మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై భక్తిశ్రద్ధలతో ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శివ గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని అన్న ప్రసాదాన్ని అందుబాటులో ఉంచడంతో కార్యక్రమం సజావుగా సాగింది.

**భక్తితో పాటు సేవా స్ఫూర్తి**

వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుండగా, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, మానవత్వం, సేవా స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తాయని స్థానికులు పేర్కొన్నారు. భక్తులకు అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని, వినాయకుడి ఉత్సవాల్లో భాగంగా అన్న ప్రసాద వితరణ చేపట్టడం అభినందనీయమని పలువురు అన్నారు..

# యూసఫ్ పేట ఈశ్వరాలయంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు







**-మోదుగాకులలో అన్నప్రసాద వితరణ**
**-రామాయణం, మహాభారతం పోటీలు**

**పాపన్నపేట, సెప్టెంబర్ 21:(తెలంగాణ పత్రిక)**

యూసఫ్ పేట గ్రామంలోని ఈశ్వర ఆలయంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవ వేడుకలు ఎంతో వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో నిర్వహించారు . ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేష పూజలు, తీర్థ ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం మనకు సనాతన సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా, ఆరోగ్యకరమైన పద్ధతిలో మోదుగాకులలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా మోదుగాకులలో ప్రసాదం స్వీకరించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**ఆకట్టుకున్న రామాయణం, మహాభారతం పోటీలు**

చిన్నారులకు, యువతకు మన ఇతిహాసాలైనా రామాయణం మహాభారతం గురించి అవగాహన కల్పించేందుకు గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక పోటీలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు విశేష స్పందన లభించగా, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు ఉత్సవ సమితి సభ్యులు శాలువాలు జ్ఞాపికలు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో పాటు మన సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని ఉద్దేశంతో మోదుగాకుల్లో అన్నదానం మరియు రామాయణం, మహాభారత పోటీలను నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తుల సహకారంతో ఈ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి, ప్రజా సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమీక్ష

**నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**






లక్ష్మణచాంద మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతులు, ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. మండలంలోని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

-ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు షూస్, యూనిఫామ్స్ పంపిణీ
-నంగునూరు ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ల ప్రారంభోత్సవం

నంగునూరు, సెప్టెంబర్ 21(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. చిన్నారులకు పాఠశాలపై ఆసక్తి పెంచేలా విద్యా వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు షూస్, యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు షూస్, యూనిఫామ్స్ అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని దేశిరెడ్డి సూచించారు. ప్రీ-ప్రైమరీ స్థాయి నుంచే విద్యార్థుల్లో అభ్యసన పట్ల ఆసక్తిని పెంచాలని అన్నారు. ఆటలు, పాటలు, బొమ్మలు, వివిధ కార్యక్రమాల ద్వారా చిన్నారులకు విద్యను అందించాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక



వసతులను మెరుగుపరచడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విద్యా ప్రమాణాలను పెంచవచ్చని పేర్కొన్నారు.

**నాలుగు నూతన కంప్యూటర్ల ప్రారంభం**

ప్రభుత్వం నంగునూరు ప్రాథమిక పాఠశాలకు సరఫరా చేసిన నాలుగు నూతన కంప్యూటర్లను మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్ తదితరులతో కలిసి కంప్యూటర్లను ప్రారంభించారు. పాఠశాలలో సాంకేతిక విద్యకు ప్రాధాన్యం పెరగడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కంప్యూటర్ పరిజ్ఞానం ప్రస్తుత విద్యా విధానంలో ఎంతో కీలకమని దేశిరెడ్డి అన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే కంప్యూటర్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల అభ్యసనకు అనుసంధానం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు అందిన కంప్యూటర్లను విద్యార్థుల విద్యాభివృద్ధికి పూర్తిస్థాయిలో వినియోగించాలని అన్నారు. డిజిటల్ విద్య ద్వారా విద్యార్థుల్లో కొత్త విషయాలను తెలుసుకునే ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.

**విద్యార్థుల్లో ఆనందం**

షూస్, యూనిఫామ్స్ అందుకోవడంతో ప్రీ-ప్రైమరీ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కొత్త కంప్యూటర్లను చూసి విద్యార్థులు ఆసక్తి కనబరిచారు. కంప్యూటర్ల వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం

-అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధే లక్ష్యం
-పేదలకు సంక్షేమ పథకాలు.. నియోజకవర్గానికి భారీగా అభివృద్ధి నిధులు
-లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 21 సెప్టెంబర్

మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని మంజీరా గార్డెన్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు రేషన్ కార్డు ఎంతో కీలకమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హత కల్పించే ముఖ్యమైన పత్రాల్లో ఇది ఒకటని అన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో నిర్లక్ష్యం జరిగిందని ఎమ్మెల్యే ఆరోపించారు. దీంతో అనేక మంది అర్హులైన పేద కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ





పథకాలకు దూరంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించి స్మార్ట్ రేషన్ కార్డులు అందించే ప్రక్రియను చేపట్టిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో అర్హత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు తీసుకురావడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, వైద్యం తదితర రంగాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అభివృద్ధి.. సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమంతో పాటు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మరోసారి స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు,మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సమావేశం

-సమావేశంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)





నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సమావేశంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా,సజావుగా నిర్వహించేలా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, పట్టణ బీజేపీ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన కార్యక్రమం

-జిల్లా పోలీస్ కార్యాలయంలో గణనాథునికి ప్రత్యేక పూజలు
-రూ.29 వేలతో గణపతి లడ్డూను సొంతం చేసుకున్న హెడ్ కానిస్టేబుల్ శంకర్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 21 సెప్టెంబర్



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలను ప్రసాదించాలని, ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది చేపట్టే ప్రతి కార్యం ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా ఆశీర్వదించాలని మహాగణపతిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం గణపతి లడ్డూ వేలంపాట నిర్వహించగా హెడ్ కానిస్టేబుల్ శంకర్ రూ.29,000లకు లడ్డూను సొంతం చేసుకున్నారు. గత ఏడు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఎస్పీ శోభాయాత్రను ప్రారంభించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పు వాయిద్యాల నడుమ కోలాటాలు, ఆటపాటలతో గణనాథునికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడంలో సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ సందీప్ రెడ్డి, ఆర్ఐ శైలేందర్, పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# SIR--2026పై రానున్న 30 నుంచి 40 రోజులు ప్రత్యేక దృష్టి సారించాలి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
-ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలిలి
-అక్టోబర్ 25లోపు అన్ని ప్రక్రియలు పూర్తి చేయాలి
-జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 21

ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో భాగంగా రానున్న 30 నుంచి 40 రోజులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం, హైదరాబాదు నుంచి ఎస్ఐఆర్--2026 కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిపై తదుపరి చర్యలు చేపట్టి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. చివరి నిమిషం వరకు ఫారం-6, 7, 8 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ముందుగానే పరిష్కరించాలని స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించాలని తెలిపారు. ప్రతి బీఎల్ఓకు నిర్దిష్ట లక్ష్యాలను కేటాయించి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అక్టోబర్ చివరి వారంలోగా అనామలీస్, ఇతర మ్యాపింగ్‌కు సంబంధించి ఓటర్లకు జారీ చేయాల్సిన నోటీసులు, వాటి పరిష్కార ప్రక్రియలను పూర్తి చేయాలని సూచించారు.




ఎస్ఐఆర్--2026కు సంబంధించిన అన్ని పనులను అక్టోబర్ 25లోపు పూర్తి చేయాలని, చివరి 10 రోజులను చివరి క్షణంలో అవసరమయ్యే సవరణలు, ఇతర ప్రక్రియల కోసం కేటాయించుకోవాలని ఆదేశించారు. ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా అందజేయాలని స్పష్టం చేశారు. ఫారం-6తో పాటు అవసరమైన డిక్లరేషన్, సంబంధిత పత్రాలను సమర్పించేలా అర్హులైన ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేసే నోటీసులను బీఎల్ఓలు మాత్రమే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. అవసరమైన సందర్భాల్లో బీఎల్ఏలు ఇళ్లను గుర్తించడంలో సహకరించవచ్చని తెలిపారు. బీఎల్ఏ ద్వారా నోటీసులు పంపిణీ చేసినట్లు గుర్తిస్తే సంబంధిత బీఎల్ఓపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, విదేశాల్లో ఉన్న ఓటర్ల తరపున వారి కుటుంబ సభ్యులు విచారణకు హాజరై, సంబంధిత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. ఈ విషయంపై బీఎల్ఓలు సంబంధిత ఓటర్లకు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సమాచారం అందించాలని




సూచించారు. బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కారం వంటి ప్రతి ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని, వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ ఆర్డీఓ రమాదేవి ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గఫర్ తదితరులు పాల్గొన్నారు.